జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 14 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 285 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: అమావాస్య, వటసావిత్రి వ్రతం, జ్యేష్ఠ అమావాస్య, గురుమౌఢ్యమి ప్రారంభం సూర్యోదయం: 5:34 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: లేదు । చంద్రాస్తమయం: 6:40 తిథి: అమావాస్య సా. 4:04 వరకు, తదుపరి పాడ్యమి, నక్షత్రం: పునర్వసు రా. 2:12 వరకు, తదుపరి పుష్యమి యోగం: వ్యాఘాతం మ. 2:00 వరకు, తదుపరి హర్షణ, కరణం: నాగవ సా. 4:04 వరకు, తదుపరి కింస్తుఘ్న రా. 2:56 వరకు, తదుపరి బవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# తీవ్ర వర్షాభావం

- అధిక లోటు వర్షపాతంతో ఎండుముఖం పట్టిన మొక్కజొన్న, పత్తి పంటలు
- మరో వారంపాటు వర్షాలు కురవకపోతే పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితులు
- ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయాధికారుల అవగాహన
- ఇప్పటివరకు 3,19,039 ఎకరాల్లో సాగు





జిల్లాలో ఎల్‌నినో ప్రభావం, నైరుతి రుతుపవనాల అనిశ్చితితో కరువు ఛాయలు కమ్ముకున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులతోపాటు భూగర్భజలాలు అడుగంటిపోతుండడంతో రైతులు తీవ్ర ఆం దోళన చెందుతున్నారు. నైరుతి రుతుపవనాలు వచ్చినా అనుకున్న స్థాయిలో వానలు కురవకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి. జిల్లాలోని కులకచర్ల, బంట్వారం, బషీరాబాద్, పెద్దేముల్, కొడంగల్ మండలాల్లో అధిక లోటు వర్షపాతం నమోదు కావడంతో సాగు చేసిన మొక్కజొన్న, పత్తి తదితర పంటలు ఎండిపోతున్నాయి. మరో వారం రోజు లు వర్షాలు కురవకపోతే పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి నెలకొన్నదని వ్యవసాయాధికారులు వెల్లడిస్తున్నారు. మరోవైపు అప్పులు చేసి విత్తనాలను నాటిన రైతులు పంటలు ఎండుతుండడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కొందరు రైతులు పంటలను కాపాడుకునేందుకు బిందెలతో పంటలకు నీరు అందిస్తున్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమ గడువును పొడిగించాలి.




రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఓటరుకు బిఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫామ్ లు అందించిన వాటిని బిఎల్ఓ లకు తిరిగి ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది.అందుకు కారణం ఎన్యుమరేషన్ ఫామ్ లు అందుకున్న ఓటర్లు సాంకేతిక సమస్యలు, పాత వివరాల ఆధారంగా రూపొందించిన లింకులు అవసరమైన సమాచారం అందుబాటు లేకపోవడం,వంటి కారణాలతో ప్రక్రియ నత్తనడకన సాగుతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా ఓటర్ల వివరాల ధ్రువీకరణ కోసం అందుబాటులో ఉంచిన లింకు 2002 నాటి ఓటరు జాబితాకు సంబంధించినదిగా ఉండడంతో చాలా మంది తమ వివరాలు గుర్తించలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న నివాస చిరునామాలు కుటుంబ సభ్యుల వివరాలు ఓటరు సంఖ్యలో ఇతర సమాచారం సరిపోక పారాలు పూర్తి చేయడం కష్ట సాధ్యమవుతుందని వాపోతున్నారు.

# రాఘవేంద్ర కాలనీ గణేష్ దేవాలయం సమీపంలో రిటైనింగ్ వాల్, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణం.

- రూ.80 లక్షల నిధులను మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి
- నిధుల మంజూరు పత్రాలను కాలనీవాసులకు అందజేసిన పరమేశ్వర్ రెడ్డి



# గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుదాం..!



జర్నలిస్టులపై రాజకీయాలు చేస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్..
మీడియాపై ఇలాంటి వివక్ష ఎప్పుడు చూడలేదు..
ముఖ్యమంత్రిని బదునాం చేస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య..
ఈ సుద్దపూసల బండారం బయటపెట్టాలి - జర్నలిస్ట్ కేపీ
గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేని ప్రభుత్వాలు సిగ్గుపడాలి
- జిల్లా అధ్యక్షుడు గణేష్..
రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు "టిడబ్ల్యూజెఎఫ్" జర్నలిస్టుల ఆందోళన
కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు

సమాజంలో ఉన్న సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నాం.. ఇప్పుడు పోరాడే జర్నలిస్టులే సమస్యల్లో పడ్డారు.. అయినా వదిలి పెట్టేది లేదు.. మనకోసం మనమే పోరాడుదాం.. గల్లి నుంచి ఢిల్లీ దాకా మన పోరాటాన్ని కొనసాగిద్దాం.. అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అక్కడికి చేరుకొని కార్యాలయ గేటు ముందు ఆందోళన నిర్వహించారు.

# తాండూరు బంగారం దుకాణదారుల మోసం వెలుగులోకి

24 క్యారెట్ బంగారం అంటూ18 క్యారెట్ల బంగారం విక్రయం!

బంగారంలో 75 శాతం మాత్రమే నాణ్యత

పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన వినియోగదారులు!





**తాండూరు జులై 13 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఓ బంగారం దుకాణం దారు చేసిన మోసం వెలుగులోకి వచ్చింది. తాండూరు పట్టణంలో కొనసాగుతున్న పవన్, మహాలక్ష్మి ,జేపీ జువెలర్స్ బంగారం దుకాణాలలో కొనుగోలు చేసిన నెక్లెస్ 24 క్యారెట్ల నాణ్యత గల బంగారం అని వినియోగదారుడిని బురిడీ కొట్టించాడు. తీరా చూస్తే 18 క్యారెట్ల నాణ్యత కల్గిన బంగారం ఇచ్చినట్లు బయటపడింది. తాండూర్ లోని పవన్, మహాలక్ష్మి ,జేపీ జువెలర్స్ బంగారం దుకాణాలలో కొనుగోలు చేసిన వినియోగదారులకు నాణ్యత గల బంగారం అని చెప్పి మోసం చేశారని తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వారి వద్ద ఉన్న బంగారాన్ని అవసరాల కోసం హైదరాబాదు బంగారం దుకాణంలో విక్రయించేందుకు తీసుకుపోగా ఇందులో 25 శాతం మేరకు తరుగుదల వస్తుందని అక్కడి బంగారం వ్యాపారస్తుడు చెప్పడంతో వినియోగదారుడు మోసపోయినట్లు గ్రహించిన అనంతరం అట్టి బంగారం దుకాణ దారులను అడగడంతో మా దగ్గర ఇలాంటి బంగారమే లభిస్తుంది ఏం చేసుకుంటావో చేసుకో అనే విధంగా మాట్లాడినట్లు చెప్పారు. దీంతో చేసేది లేక స్థానిక పట్టణ పోలీసులకు ఫిర్యాదు కూడా చేసినట్లు వినియోగదారుడు చెప్పారు. ఇలాంటి బాధితులు ఎంతమంది ఉన్నారో వేచి చూడాల్సిందే.

# తీవ్ర వర్షాభావం..

వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా పదిహేను రోజుల ప్లాన్‌ను వ్యవసాయ శాఖ సిద్ధం చేసింది. జూలై 15 నుంచి జూలై 31 వరకు వర్షాలు కురవకపోతే ఏ ప్రత్యామ్నాయ పంటలు వేయాలి. ఆగస్టు 1-ఆగస్టు 15 వరకు వర్షాలు కురవకపోతే ఏయే పం టలు వేయాలనే దానిపై రైతులకు అవగాహన కల్పించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మరోవైపు ఆగస్టు 15 వరకు వర్షాలు కురవకపోతే ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించనున్నది.
ఐదు మండలాల్లో తీవ్ర వర్షాభావం..
జిల్లాలోని ఐదు మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. వానకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా అంతంత మాత్రంగానే వర్షాలు కురిశాయి. జిల్లాలో సాధార ణం కంటే లోటు వర్షపాతం నమోదైంది. జూన్ 15 నుంచి జూలై 15 వరకు సాధారణ వర్షపాతం 185.2 మి.మీటర్లు కురువాల్సి ఉండగా 114.1 మి.మీటర్లే నమోదైంది. జిల్లాలో ని ఐదు మండలాల్లో అధిక లోటు వర్షపాతం, మరో 10 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. జిల్లాలోని కులకచర్ల, బంట్వారం, బషీరాబాద్, పెద్దేముల్, కొడంగల్ మండలాల్లో సాధారణం కంటే 60శాతం నుంచి 99శాతం మేర తక్కువ వర్షపాతం నమోదైంది. కులకచర్ల మండలంలో సాధారణ వర్షపాతం 172.8 మి.మీటర్లు కాగా కేవలం 42.6 మి.మీటర్లు నమోదుకాగా, 75 మి.మీటర్లు, బంట్వారం మండలంలో సాధారణ వర్షపాతం 195.2 మి.మీటర్లు కాగా కేవలం 26 మి.మీటర్లు, పెద్దేముల్ మండలంలో సాధారణ వర్షపాతం 207.4 మి.మీటర్లుకాగా, 17.9 మి.మీటర్లు, బషీరాబాద్ మండలంలో సాధారణ వర్షపాతం 191.9 మి.మీటర్లుకాగా, 29.6 మి.మీటర్లు, కొడంగల్ మండలంలో సాధారణ వర్షపాతం 181.6 మి.మీటర్లుకాగా, 38.9 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.
జిల్లాలో లోటు వర్షపాతం నమోదైన మండలాల్లో.. మర్పల్లి మండలంలో సాధారణ వర్షపాతం 173.1 మి.మీటర్లుకాగా, 79.1 మి.మీటర్లు, నవాబుపేటలో 180.5 మి.మీటర్లకు 119 మి.మీటర్లు, పరిగిలో 180.6 మి.మీటర్లకు 125 మి.మీటర్లు, దోమలో 173.8 మి.మీటర్లకు 98 మి.మీటర్లు, ధారూరులో 199.2 మి.మీటర్లకుగాను 105.4 మి.మీటర్లు, కోట్‌పల్లిలో 194.2 మి.మీటర్లకుగాను 98.5 మి.మీటర్లు, తాండూరులో 205.7 మి.మీటర్లకుగాను 103 మి.మీటర్లు, యాలాలలో 189.5 మి.మీటర్లకుగాను 111.4 మి.మీటర్లు, దౌల్తాబాద్ మండలంలో 168.8 మి.మీటర్ల వర్షపాతానికిగాను 78.5 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

## 61 కోట్లు దాటిన డిజిటల్ పేమెంట్స్

**హైదరాబాద్ :** స్మార్ట్‌ఫోన్లలో ఉండే బయోమెట్రిక్ అథెంటికేషన్ (ఆన్-డివైస్) ఆధారంగా జరిగిన యూపీఐ పేమెంట్లు 2026 జూన్ నెలలో 61.1 కోట్లు దాటాయి. ఈ మొత్తం లావాదేవీల విలువ రూ. 25,416 కోట్లుగా నమోదైంది. రోజువారీ అవసరాల కోసం ప్రజలు ఈ విధానాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారని ఈ గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లోని ఫింగర్‌ప్రింట్ లేదా ఫేషియల్ రికగ్నిషన్ ఉపయోగించి జఖఐ పేమెంట్లను సులభంగా పూర్తి చేయవచ్చు.యూపీఐ వినియోగదారులు తమ రోజువారీ చెల్లింపుల కోసం బయోమెట్రిక్ ఆధారిత అథెంటికేషన్ ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఇది డిజిటల్ చెల్లింపుల రంగంలో మరింత వేగవంతమైన, సరళమైన మరియు సులువైన పద్ధతి వైపు మారుతున్న కాలానికి సంకేతంగా నిలుస్తోంది. ఈ ఫీచర్ వ్యక్తుల మధ్య జరిగే చెల్లింపులకు , అలాగే వ్యాపారులకు చేసే చెల్లింపులకు కూడా సపోర్ట్ చేస్తుంది. దీనివల్ల నిత్యం చేసే చెల్లింపులు మరింత వేగంగా, సులువుగా పూర్తవుతున్నాయి.ఈ బయోమెట్రిక్ అథెంటికేషన్ సదుపాయం రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐ లావాదేవీలకు కూడా అందుబాటులో ఉంది. దీనివల్ల యూపీఐ పిన్ అవసరం లేకుండానే క్రెడిట్ కార్డ్ ద్వారా పేమెంట్లు చేయవచ్చు. సాధారణంగా సేవింగ్స్ ఖాతా నుండి యూపీఐ పేమెంట్ చేసేటప్పుడు ఉండే అదే వేగం, సౌకర్యాన్ని ఇది క్రెడిట్ కార్డ్ లావాదేవీలకు కూడా అందిస్తుంది."బయోమెట్రిక్ విధానానికి పెరుగుతున్న ఆదరణను చూస్తుంటే, యూపీఐ వినియోగదారులు సులభమైన, వేగవంతమైన పేమెంట్ అనుభవాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అర్థమవుతోంది. జూన్ నెలలోనే రికార్డు స్థాయిలో 60 కోట్లకు పైగా లావాదేవీలు నమోదు కావడం విశేషం. రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐతో సహా అన్ని రకాల చెల్లింపుల్లోనూ ఈ విధానానికి మంచి స్పందన వస్తోంది. ఇప్పటికే పలు బ్యాంకులు, యూపీఐ యాప్‌లు తమ కస్టమర్లకు బయోమెట్రిక్ సదుపాయాన్ని అందిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ఈ పద్ధతిని ఎంచుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నాము"

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా"

**పెద్దపల్లి :** పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాన్లీ, పల్లవి, మల్లారెడ్డి యూనివర్సిటీ, జ్యోతిష్మతి, ఐఐటిసి తదితర ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని సుమారు 100 వినూత్న ప్రాజెక్ట్ ప్రతిపాదనలు సమర్పించా రు. సమాజానికి ఉపయోగప డే నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిష్కారాలను విద్యార్థులు ప్రదర్శించగా, నిపుణులైన జడ్జీలు పారదర్శకంగా వాటిని పరిశీలించి మూల్యాంకనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు బృందాల కు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. అ లాగే మెరిట్ జాబితాలో ఎంపికైన వినూత్న ఆలోచనలను భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎం ఎస్ ఎంఈ ఐడియా

# పేదింటి ఆడపడుచు వివాహానికి ప్రభుత్వం కానుక

-కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకం

-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**పెద్దేముల్ జులై 13 ప్రజా జ్యోతి :-** పేదింటి ఆడపడుచుల వివాహానికి ప్రభుత్వం ద్వారా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో వివాహ అనంతరం రూ లక్ష 16 రూపాయల కానుక అందజేయడం సంతోషకరమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని రైతువేదిక భవనం లో మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు రూ.67లక్షల 07వేల ,772 రూపాయల విలువ గల కళ్యా ణలక్ష్మి ,షాదీముబారక్ పథకం ద్వారా విడుదలైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాలతో ప్రయోజనం పొందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తూ, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి నిరుపేదకూ పారదర్శకంగా అందించేలా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లాల్ రెడ్డి, జనగాం సర్పంచ్ అరుణ,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# న్యూ బైక్ స్కిడ్ యువకుడు మృతి

మరో యువకునికి స్వల్ప గాయాలు



**ధారూర్, జూలై 13(ప్రజా జ్యోతి):** న్యూ బైక్ స్కిడ్ అవడంతో ఓ యువకుడు మృతి చెందాడు. స్తానికులు, పోలీసుల వివరాల ప్రకారం. మండలం పరిధిలోని నాగసమందర్ గ్రామానికి చెందిన కోలి మల్లేశం పెద్ద కుమారుడు విష్ణువర్ధన్(23) హైదరాబాద్ లోని ఓ కంపెనీలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో కొత్త బైక్ ను కొనుగోలు చేశాడు. ఆదివారం రాత్రి స్వగ్రామం నుంచి విష్ణువర్ధన్, తన స్నేహితుడు వడ్ల కార్తీక్ లు హైదరబాద్ కు బయలుదేరారు. ఈ ప్రయాణంలో కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు మూల మలుపు వద్దకు రాగానే న్యూ బైక్ స్కిడ్ అయి ఎడమవైపు గుంతలో పడి అటవీ సరిహద్దు స్తంభాన్ని డీకొన్నాడు. దీంతో విష్ణువర్ధన్ తల పగిలి తీవ్రమైన గాయం కాగా, కార్తీక్ తలకు స్వల్ప గాయమైంది. దీంతో కుటుంబీకులు వికారాబాద్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే విష్ణువర్ధన్ మృతి చెందినట్లు నిర్ధారించారు. సోమవారం సమాచారం అందుకున్న సీఐ రఘురాములు, ఎస్ఐ రాఘవేందర్ సిబ్బందిలో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# జీవన్గి గ్రామంలో సర్ ప్రక్రియను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి



**బషీరాబాద్ జులై 13 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి సోమవారం జీవన్గి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బిఎల్ఒలు, బిఎల్ఎలతో కలిసి సర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి, కార్యక్రమాన్ని వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయాలని అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ రాజవర్ధన్ రెడ్డి స్వయంగా తన సర్ ఫారాన్ని కూడా నింపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా సర్ ఫారాన్ని సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం జీవన్గి గ్రామంలో సర్ ప్రక్రియ 65 శాతం పూర్తవగా, బషీరాబాద్ మండలంలోనే మొదటి స్థానంలో నిలవడం విశేషం. ఈ విజయానికి కృషి చేస్తున్న బిఎల్ఒలు, బిఎల్ఎలు గ్రామ ప్రజలను రాజవర్ధన్ రెడ్డి అభినందించారు. మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి జీవన్గి గ్రామాన్ని మండలానికి ఆదర్శ గ్రామంగా నిలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రబాకార్,జీపిఓ అశోక్, గోవర్ధన్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం

**రంగారెడ్డి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీలో ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి ఓట్లు పోవ్వివకుండా జాగ్రత్త పడాలి. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా ఈ కార్యక్రమం వుందని అన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వలేకే ఓట్లు తొలగించే డ్రామా ఎస్ఐఆర్. గడపగడపకు తిరిగి వివరాలు సేకరించవలసిన అధికారులు ఒకే చోట ఖీ ఫారంలు పంచుతున్నారు. అధికారులు వచ్చిన సమయంలో ఇంట్లో లేకపోతే వాళ్ళ ఓట్లు తొలగించే పన్నాగం పడుతున్నారు అధికారులు. అధికారులు సైతం కాంగ్రెస్ ఏజెంట్లుగా పనిచేస్తున్నారు . అధికారుల ధోరణి మారకపోతే న్యాయస్థానినికి వెళ్ళి పిర్యాదు చేశాం. బిఆర్ఎస్ కార్యకర్తలు బీఎల్వో లతో కలిసి ఓట్లు తొలగించకుండా వివరాలు సేకరించేలా పనిచేయాలని అన్నారు.

# వికారాబాద్ పోలీసులకు సేవా పతకాలు

ఎస్పీ చేతుల మీదుగా క్రీడాకారులకు ఘన సత్కారం



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు ప్రదానం చేయడంతో పాటు, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో, నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఉత్తర్వుల మేరకు ఎ. శ్రవణ్ కుమార్ (ఏ ఎస్ ఐ), జి. ప్రకాష్ (ఏ ఆర్ ఎస్ ఐ), కె. మోహన్ రాజ్ (ఏ ఆర్ ఎస్ ఐ), పి. సంజీవయ్య (ఏ ఆర్ ఎస్ ఐ), ఎస్. విఠలయ్య (ఏ ఆర్ ఎస్ ఐ)లకు సేవా పతకాలను ఎస్పీ అందజేశారు. అలాగే ఇటీవల నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026 (క్లస్టర్-ఎ)లో ప్రతిభ కనబరిచిన వికారాబాద్ పోలీస్ జట్టు మొత్తం 8 పతకాలు సాధించింది. ఇందులో 3 రజత, 5 కాంస్య పతకాలు ఉన్నాయి. రజత పతకాలు సాధించిన వారు: డబ్ల్యూ పిసి స్రవంతి (ఆర్మ్ రెజ్లింగ్--50 కేజీలు), పిసి శివదర్శన్ (వెయిట్ లిఫ్టింగ్--60 కేజీలు), పిసి మహేందర్ (ఆర్మ్ రెజ్లింగ్--85 కేజీలు). కాంస్య పతకాలు సాధించిన వారు: డబ్ల్యు పిసి రేణుక (వుషు--60 కేజీలు), డబ్ల్యు పిసి కవిత (బాక్సింగ్--50 కేజీలు), డబ్ల్యు పిసి వినోద (ఆర్మ్ రెజ్లింగ్--65 కేజీలు), పిసి జై ఆనంద్ (ఆర్మ్ రెజ్లింగ్--70 కేజీలు), పిసి శ్రీనివాస్ (ఆర్మ్ రెజ్లింగ్--60 కేజీలు). ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సేవా పతకాలు ప్రతి పోలీస్ అధికారికి గౌరవప్రదమైన గుర్తింపని, అది విధి నిర్వహణలో చూపిన నిబద్ధతకు ప్రతీక అని తెలిపారు. పోలీస్ సిబ్బంది విధుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎస్పీ సూచించారు.

# పరిగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ స్నేహ మెహ్రా

ప్రజలకు సత్వర న్యాయం అందించాలి -- సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి



**పరిగి, జూలై 13 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా, ఐపీఎస్ సోమవారం పరిగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరును సమీక్షించారు. రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, సీసీటీఎన్ఎస్ నమోదు, స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే స్వీకరించి చట్టబద్ధంగా విచారణ పూర్తి చేసి బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు డ్రగ్స్, గంజాయి, పేకాట, అక్రమ మద్యం, సైబర్ నేరాలు అలాగే ఇతర సంఘవిద్రోహ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. రాత్రి వేళల్లో వాహన తనిఖీలు, బీట్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అనంతరం "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కొండల్ రెడ్డి, ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కేసు నమోదు

ఎస్ఐ విఠల్





**బషీరాబాద్ జులై 13 ప్రజాజ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ విఠల్ తెలిపారు సోమవారం ఉదయం ఎక్మాయి వాగు నుండి ఎక్మాయి గ్రామానికీ అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండ ఈసుక తరలిస్తున్న ముడు ట్రాక్టర్లు డ్రైవర్లు 1) దేవనూర్ వెంకటప్ప తండ్రి భీమప్ప ఇంజిన్ టీజీ 34ఎ2337 (2)తుప్పుడు శ్రీనివాస్ తండ్రి వెంకటయ్య ట్రాక్టర్ ఇంజన్ టీజీ34బీ3245 (3) సందపురం నరసిములు తండ్రి రాంచందర్ ట్రాక్టర్ ఇంజన్ టీజీ34ఎ8681 ట్రాక్టర్ స్వాదినపర్చుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశామని బషీరాబాద్ ఎస్ఐ విఠల్ తెలిపారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమ గడువును పొడిగించాలి.

**ఎన్యుమరేషన్ ఫామ్ నింపడంపై ఓటర్లలో ఆందోళన అపోహలు.**

**2002 ఓటర్ లిస్టు కు సంబంధించిన బంధువుల వివరాలు వ్రాయడంలో అష్ట కష్టాలు.**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 13 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఓటరుకు బిఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫామ్ లు అందించిన వాటిని బిఎల్ఓ లకు తిరిగి ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది.అందుకు కారణం ఎన్యుమరేషన్ ఫామ్ లు అందుకున్న ఓటర్లు సాంకేతిక సమస్యలు, పాత వివరాల ఆధారంగా రూపొందించిన లింకులు అవసరమైన సమాచారం అందుబాటు లేకపోవడం,వంటి కారణాలతో ప్రక్రియ నర్తనడకన సాగుతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా ఓటర్ల వివరాల ధ్రువీకరణ కోసం అందుబాటులో ఉంచిన లింకు 2002 నాటి ఓటరు జాబితాకు సంబంధించినదిగా ఉండడంతో చాలా మంది తమ వివరాలు గుర్తించలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న నివాస చిరునామాలు కుటుంబ సభ్యుల వివరాలు ఓటరు సంఖ్యలో ఇతర సమాచారం సరిపోక పారాలు పూర్తి చేయడం కష్ట సాధ్యమవుతుందని వాపోతున్నారు. చాలాచోట్ల ఈ ప్రక్రియ 60 శాతానికి మించి జరగలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న గడువులో ప్రతి అర్హత కలిగిన ఓటరు తన వివరాలను సరి చేసుకుని ఫారాలు సమర్పించడం కష్టమవుతుందని ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమ గడువును మరికొంత కాలం పెంచాలని, తొందరపాటుతో ప్రక్రియ ముగిస్తే అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు కాకపోయే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక బిఎల్వో ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎన్యుమరేషన్ ఫారాలు అందుకున్న ఓటర్లు ఫామ్ ఎలా నింపాలో తెలియక సందేహాల నివృత్తి కోసం బిఎల్వోల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.దీంతో బిఎల్వోలకు ఉన్న ఇతర పనులకు ఆటంకం ఏర్పడి సర్ ప్రక్రియ నత్తనడకతో పోటీపడుతోంది.మరికొన్ని చోట్ల బీఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందించవలసి ఉండగా కాలనీలో ఒకే




చోట కూర్చొని వచ్చిన వారికి మాత్రమే ఫారాలు అందించి చేతులు దులుపుకుంటున్నారని దీంతో ఇతరులకు ఎన్యుమరేషన్ ఫారాలు అందడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు తన ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని మరికొంత కాలం పొడిగించాలి అనే విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి,చూడాలి మరి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో?

# రాఘువేంద్ర కాలనీ గణేష్ దేవాలయం సమీపంలో రిటైనింగ్ వాల్, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణం.

**రూ.80 లక్షల నిధులను మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి**

**నిధుల మంజూరు పత్రాలను కాలనీవాసులకు అందజేసిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, జూలై13,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ సర్కిల్ బీరప్పగడ్డ లోని రాఘవేంద్ర కాలనీలో గణేష్ దేవాలయం సమీపంలో రిటైనింగ్ వాల్, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణ పనులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు రూ.80 లక్షల నిధులను మంజూరు చేయించారు. సోమవారం రాఘవేంద్రకాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందచేశారు.అభివృద్ధి పనులతో సమస్యల పరిష్కారం: పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ నిధులతో రిటైనింగ్ వాల్ నిర్మాణంతో కాలువ ఒడ్డు బలపడటంతో పాటు నేల కోతను నివారించ వచ్చన్నారు. భారీ వర్షాల సమయంలో సమీప రహదారులు,నివాస ప్రాంతాలకు రక్షణ కల్పించబడుతుందన్నారు. అలాగే, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణం ద్వారా పాదచారులు, వాహనాల రాకపోకలు సురక్షితంగా సౌకర్యవంతంగా సాగేందుకు అవకాశం కలుగుతుందని అభివృద్ధి పనులు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడంతో పాటు ప్రాంత అభివృద్ధికి, ప్రజల భద్రతకు సౌకర్యాలకు ఎంతో దోహదపడతాయన్నారు.
కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆగం రెడ్డి సీనియర్ కాంగ్రెస్



నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి రాజేష్ ముదిరాజ్,మహేష్ ముదిరాజ్ కాలనీ వాసులు గంగాధర్ గౌడ్
అజయ్ కుమార్ గుప్తా, సుధాకర్ రెడ్డి రాజేశ్వర్ రావు,మురళీ కృష్ణ,కిరణ్,భట్కీర్ జంగయ్య మల్లేష్ యాదవ్,వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుదాం..!

- జర్నలిస్టులపై రాజకీయాలు చేస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్..
- మీడియాపై ఇలాంటి వివక్ష ఎప్పుడు చూడలేదు..
- ముఖ్యమంత్రిని బదునాం చేస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య..
- ఈ సుద్దపూసల బండారం బయటపెట్టాలి – జర్నలిస్ట్ కేపీ
- గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేని ప్రభుత్వాలు సిగ్గుపడాలి – జిల్లా అధ్యక్షుడు గణేష్..
- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు "టిడబ్ల్యూజెఎఫ్" జర్నలిస్టుల ఆందోళన
- కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు

కొత్తూర్ జులై 13 (ప్రజా జ్యోతి) సమాజంలో ఉన్న సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నాం.. ఇప్పుడు పోరాడే జర్నలిస్టులే సమస్యల్లో పడ్డారు.. అయినా వదిలి పెట్టేది లేదు.. మనకోసం మనమే పోరాడుదాం.. గల్లి నుంచి ఢిల్లీ దాకా మన పోరాటాన్ని కొనసాగిద్దాం.. అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అక్కడికి చేరుకొని కార్యాలయ గేటు ముందు ఆందోళన నిర్వహించారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లాకు అధ్యక్షుడు శేరీబాయి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేవేందర్, ఎండి ఖాజాపాషా కేపి, శ్రీనివాసచారి, చంద్రశేఖర్, మన్సూర్ అలీ ఖాన్, శ్రీశైలం, నరసింహారెడ్డి, రాజశేఖర్ తదితరులతో పాటు షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, అమన్ గల్, శంషాబాద్, చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్, కడ్తాల్, తలకొండపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, గండిపేట్ తదితర ప్రాంతాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా అక్రిడేషన్ కార్డు ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు తదితర విషయాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ.. చిన్న సమస్యల కోసం కూడా పోరాడాల్సిన పరిస్థితి జర్నలిస్టులకు ఏర్పడుతుందని, ఇది అత్యంత దారుణమని అన్నారు. ఇదంతా ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆడిస్తున్న నాటకం అని, దీనిపై ప్రశ్నించడానికి వెళితే కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ తీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బదనాం చేస్తుందని ఆరోపించారు. ఎలాంటి సమస్యలనైనా తమ వార్తల ద్వారా తెలియజేసే జర్నలిస్టులు చిన్న సమస్యల కోసం పోరాడాల్సిన దుస్థితి ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో ఎదుర్కొంటున్నామని అన్నారు. 40 ఏండ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ రైల్వే పాసు సమస్యలపై కేంద్ర ప్రభుత్వంతో పోరాడేందుకు త్వరలో జర్నలిస్టులు ఢిల్లీ వెళ్లాల్సి ఉందని తెలిపారు. ఇక్కడ గల్లి అయిన అక్కడ ఢిల్లీ అయినా టిడబ్ల్యూజేఎఫ్ ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కొన్ని జర్నలిస్టు యూనియన్లు రాజకీయ పార్టీలలా వ్యవహరిస్తూ జర్నలిజంలో రాజకీయాలు తెచ్చి విభజించి పాలిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రిని, మంత్రి పొంగులేటిని కలిసి మాట్లాడటం జరిగిందన్నారు. జర్నలిస్టులకు రైలు, మెట్రో రైలులో కూడా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశామని తెలిపారు. అలాగే విద్య, వైద్యం విషయంలో సహకారం అందించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు గుర్తింపు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్నారు.

**తీగ లాగుతాం.. డొంక కదిలిస్తాం..**

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేపీ**

కొంతమంది అధికారులు అంతా రూల్స్ ప్రకారమే వెళుతున్నామని బిల్డప్పులు ఇస్తున్నారు.. కానీ చదువురాని వాళ్లకు కూడా గుర్తింపు కార్డులు జారీ చేశారనీ, కానీ దశాబ్దాలుగా జర్నలిస్టులుగా పని చేస్తున్న వారిని మాత్రం పక్కన పెట్టారన్నారు. దీనిని వదిలిపెట్టేది లేదు.. తీగలాగితే డొంక కదిలిస్తాం.. అని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జర్నలిస్ట్ కేపీ అన్నారు. జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అక్రిడేషన్ గుర్తింపు కార్డుల విషయంలో ఇంత దారుణాన్ని ఇప్పటిదాకా చూడలేదని, జర్నలిస్టులను పనిగట్టుకొని కొందరు వెంటాడుతూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని వారికి ఎంతమందికి అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు ఆ జాబితా తమ వద్ద ఉన్నాయని త్వరలోనే అక్రిడేషన్ ప్రక్రియ పూర్తయ్యాక అన్ని వివరాలు బయటపెడతామని హెచ్చరించారు. దీనిపై కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సుద్దపూసల వ్యవహరిస్తున్న అధికారుల బండారాన్ని త్వరలోనే బయటపెడతామని హెచ్చరించారు. నిరంతరం వార్తల ద్వారా ప్రజల్లో ఉండి సేవలు అందిస్తూ, నాయకులకు ప్రచారం కల్పించే జర్నలిస్టుల పట్ల ఇలా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. చాలామంది జర్నలిస్టులను కార్డులు ఇవ్వకుండా వేధిస్తున్న ఈ తీరుపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కనీస అవగాహన లేని, అక్షరం ముక్క రాయలేని జర్నలిస్టులకు కార్డులు ఇచ్చారు.. ఇంగ్లీషు రాయడం చేతకాని జర్నలిస్టులకు ఆంగ్ల పత్రికల్లో కార్డులు ఇచ్చారు.. ఫీల్డ్ కు సంబంధం



లేని వారికి కూడా కార్డులు ఇచ్చారని, కానీ దశాబ్దాలుగా అంకితభావంతో సేవలు అందిస్తున్న జర్నలిస్టులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోరాడి హక్కులను సాధించుకుంటామని ఈ సందర్భంగా వెల్లడించారు. జర్నలిస్టును గుర్తించలేని ప్రభుత్వం సిగ్గుపడాలి.. టియుడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు గణేష్ సమాజానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులను గుర్తించలేని ప్రభుత్వం సిగ్గుపడాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు కార్డుల ప్రక్రియలో పూర్తిస్థాయిలో పక్షపాత ధోరణి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై ప్రజాస్వామ్యయుతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను చూసి వారి తరపున ప్రచారం చేసి గెలిపిస్తే గెలిచాక జర్నలిస్టులను పూర్తిగా పక్కన పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం, వైద్య సదుపాయం కల్పించడం, జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య లక్ష్యంగా ఈ పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. సూర్య దినపత్రికను అదేవిధంగా మరికొన్ని దినపత్రికలను కక్షపూరిత ధోరణిలో పక్కన పెట్టారని ఇదంతా యూనియన్ల రాజకీయమని అన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతుందని ఎల్లప్పుడూ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి ఉండడని అవకాశం మాకు కూడా వచ్చినప్పుడు తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. ఇంతకు మునుపు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడలేదు అన్నారు. హైదరాబాదులో ఈ నెల 15వ తేదీన జరిగే ధర్నాకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రాంతాల జర్నలిస్టులు రఘు, నరేష్, గోపాల్, బుచ్చన్న, యాదగిరి, జగన్, నరసింహ, సురేంద్ర, శంకర్, కస్తూరి రంగనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, రాకేష్, కృష్ణ, ధరణీపాల్, శివ కుమార్, నరేందర్ గౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్,

# ఉప్పల్ గౌడ్స్ ,ముదిరాజ్ మరియు కుమ్మరి గ్రేవి యార్డ్ కు మహర్దశ

**మాజీ కార్పొరేటర్ బన్నాల**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి సహకారంతో 1 కోటి 80 లక్షల రూపాయల నిధులు మంజూరు**



**ఉప్పల్,జూలై13,(ప్రజా జ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్ లో గౌడ్స్ ముదిరాజ్ కుమ్మరి సంఘం గ్రేవ్ యార్డ్ కు 1 కోటి 80 లక్షల నిధులు సాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే కి ఉప్పల్ గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కు రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కు శాలువాతో సత్కరించి వారి కి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి తను కట్టుబడి ఉన్నానని తన ఎన్నికల లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నానని బీరప్ప గడ్డ డివిజన్ లోని గౌడ్స్ ముదిరాజ్ కుమ్మరి కులస్తుల కు 1 కోటి 80 లక్షల రూపాయల నిధులు సాంక్షన్ చేయించానని, మొదటి దఫా లో 45 లక్షలతో గ్రేవియార్డ్ నిర్మాణ పనులు మొదలు పెడతారని దశలవారీగా మొత్తం 1 కోటి 80 లక్షల రూపాయలతో మోడల్ గ్రేవీ కింద దాన్ని తీర్చు దిద్దుతామని అన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ముగ్గురు కులస్తుల నాయకుల అందరితో కలిసి ఇనాగరేషన్ తో పనులు మొదలు పెట్టుకుందామని అన్నారు.ఎమ్మెల్యే కార్పొరేటర్ కి సత్కరించిన వారిలో గౌడ సంఘం సభ్యులు బజారు కృష్ణ గౌడ్, బింగి బిక్షపతి గౌడ్, బింగి శ్రీరాములు గౌడ్ ,బజార్ మురళీకృష్ణ గౌడ్, పొటగని బాలరాజు గౌడ్, నేర్ధం భాస్కర్ గౌడ్, బూత్కూర్ సాయి కుమార్ గౌడ్, మించ కృష్ణ గౌడ్, బందారం రాముగౌడ్, బింగి భరత్ గౌడ్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ ,బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, బందారం లక్ష్మణ్ గౌడ్, బూత్కూరి నవీన్ గౌడ్ భూత్కూరి గణేష్ గౌడ్ వెంకటేష్ గౌడ్ గౌడ సంఘం ప్రతిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బ్రేక్‌ఫాస్ట్ డ్రైవ్‌లో గో-కార్ట్ రేసింగ్ నిర్వహించిన స్పిన్నీ



**హైదరాబాద్, జూలై 13 (ప్రజా జ్యోతి) :** డ్రైవింగ్ పట్ల అభిరుచి ఉన్న వారిని ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా స్పిన్నీ బ్రేక్‌ఫాస్ట్ డ్రైవ్‌లో గో-కార్ట్ రేసింగ్ నిర్వహించినట్లు స్పిన్నీ తెలంగాణ క్లస్టర్ హెడ్ మిస్టర్ బిశ్వజిత్ బోస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని ఫీనిక్స్ ట్రివియాలో ఉన్న స్పిన్నీ కార్ హబ్ నుంచి ప్రారంభమైన స్పిన్నీ బ్రేక్‌ఫాస్ట్ డ్రైవ్, నానక్‌రామ్‌గూడ సమీపంలోని ఎఫ్ఎన్ఎఫ్ అరేనా గో-కార్టింగ్ వద్ద గో-కార్ట్ రేసింగ్‌తో పాల్గొన్న వారిని ఆశ్చర్య పరిచిందని తెలిపారు. ఈ అనుభవాన్ని కస్టమర్లు తుకారాం, సంతోష్ కుమార్, మధు ప్రశంసించారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో స్పిన్నీ నాలుగు కార్ హబ్‌లు, విశాఖపట్నంలో ఒక స్పిన్నీ పార్క్ ద్వారా సేవలు అందిస్తోందని తెలిపారు. దేశ వ్యాప్తంగా 57కు పైగా కార్ హబ్‌లు, 76 నగరాల్లో కార్యకలాపాలతో ప్రతి నెల 10 వేలకుపైగా కార్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడినవెలుగు గుట్ట ఆలయం

**చతుర్దశి,ఆరుద్ర నక్షత్రము,మాస శివరాత్రి, శ్రీ మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు**



**ఉప్పల్,జులై13,(ప్రజా జ్యోతి):** జులై 13 అత్యంత శక్తివంతమైన మహాశైవ యోగం! కృష్ణ చతుర్దశి, ఆరుద్ర నక్షత్రం,మాస శివరాత్రి కలయిక సోమవారం తో శతాబ్దానికి ఒకసారి మాత్రమే సంభవిస్తుంది. 2050 సంవత్సరం వరకు ఈ లాంటి మహా శివ యోగం రాదు ఈ పవిత్రమైన రోజున శివాలయం లో పూజలు, అభిషేకాలు చేయడం అత్యంత శ్రేయస్కరం. ఈ విశేషమైన రోజును భక్తులు వేలాది మంది వెలుగుగుట్ట శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం లో పంచామృత అభిషేకాలు అర్చనల తో సద్వినియోగం చేసుకున్నారు . సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకూ భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్ గొరిగే పెద్ద మల్లేష్ కురుమ ఈఓ పెద్దిశ్రీకాంత్ ఫౌండర్ ట్రస్టీ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ,దేవాలయ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ మురళి,రాజు,బండారి మంజుల తదితరులు పాల్గొన్నారు

# పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత..!

**సర్పంచ్ జెట్ట కుమార్**



**నందిగామ, జూలై 13(ప్రజాజ్యోతి):** గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యతగా తీసుకోవాలని నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అవి పెంచే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఎటు చూసినా పచ్చదనం పరిశుభ్రత కనిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలరాజ్, శ్రీనివాస్, శ్రీశైలం, మహేందర్, రత్నం, బండ మహేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీ అనిల్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుజనాన ఆర్ట్స్ క్రియేషన్స్ 'ఎక్సలెంట్ అవార్డు--2026' అందుకున్న సామాజిక

**కుత్బుల్లాపూర్ జులై 13(ప్రజా జ్యోతి )** సుజనాన ఆర్ట్స్ క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో సకల కళా సమ్మేళనం సందర్భంగా ఎక్సలెంట్ అవార్డు 20 26 సంవత్సరానికి దిల్సుఖ్ నర్ లోగల బాబు జగ్జీవన్ రామ్, ఆడిటోరియ ంలో, డాక్టర్ వేణుగోపాల చారి మాజీ కేంద్రమంత్రివర్యులు వారి ఆధ్వర్యంలో సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఘనంగా సన్మానించి, మాట్లాడుతూ సమాజ సేవ చేసే వారిని సన్మానించడం నాకు గర్వంగా ఉంది రవీందర్ పర్యావరణ పై నీటి పొదుపు పై, ప్రతి ప్లాటులో ఇంకుడు గుంతలు ఇంజక్షన్ బోర్ ఉండాలని, ప్లాస్టిక్ నివారించాలని, చిన్నపిల్లలకు ఈతపై అవగాహన కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని నేను స్వాగతిస్తూ ఉన్నాను ఆయన కోరిక నెరవేరాలని ఆ భగవంతున్ని ప్రభుత్వాన్ని కోరుకుంటూ, చిన్నపిల్లల నృత్యాలు చూస్తూ ఉంటే పిల్లల నైపుణ్యాన్ని ఈ విధంగా బయటికి తీయడం ఆనందదాయకం చిన్నపిల్లలకు ఫోన్లు ఇవ్వడం ప్రమాదకరం చిన్నపిల్లలు ఫోన్ చూస్తేనే భోజనం చేస్తున్నారని కనబడుతుంది అందుకని చిన్న పిల్లలకు ఇటువంటి కళా నైపుణ్యాన్ని నృత్యాలను చూయిస్తూ నేర్పించాలని కలలను కాపాడుకోవాలని అన్నారు, తదుపరి అవార్డులు ఇవ్వడం జరిగింది,మరియు ఆర్ఆర్ పిల్లే కూడా అవార్డు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేంద్ర కుమార్ పూనా ఆర్టిస్ట్, శ్రీమతి డాక్టర్ సముద్రాల శ్రీదేవి , డాక్టర్ శ్రీమతి భాగ్యలక్ష్మి రెడ్డి, మరియు వీర భోగ వసంతరాయులు ప్రజా ప్రతి, మొదలగువారు పాల్గొని వివిధ రంగాల్లో విద్యార్థులు నృత్య ప్రదర్శన అద్భుతంగా చేయడంతో విద్యార్థులకు బహుమతులు మేమెొ టోలు, అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి పిల్లల తల్లిదండ్రులు ప్రేక్షకులు ఎంతో ఆనంద ఉత్సవాల్లో మునిగిపోయినారు




ఆడిటోరియం అంత చప్పట్లతో మారుమోగింది అవార్డు రావడంతో రవీందర్ అను నాకు ఇంకా బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను మునుముందు నా సాయి శక్తుల ప్రజలకు సేవ చేస్తానని సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆ భగవంతుడు నాకు మీ అందరి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరడం జరిగింది

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం,

- ప్రజావాణిలో 29 వినతులను స్వీకరించిన ఎంఎంసీ కమిషనర్
- ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి ఆదేశాలు
- ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన సేవలందించడమే లక్ష్యం
- ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి కమిషనర్

**ఉప్పల్,జూలై13,(ప్రజాజ్యోతి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి వారి సమస్యలను ఓర్పుగా ఆలకించారు. అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, సత్వర పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపించాలని ఆదేశించారు.

శాఖల వారీగా అందిన దరఖాస్తులు:
టౌన్ ప్లానింగ్ -- 17
ఇంజినీరింగ్ -- 10
రెవెన్యూ -- 2
మొత్తం దరఖాస్తులు: 29

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే సమర్థవంతమైన వేదిక అని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన, పౌర కేంద్రిత పాలన అందించేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ నిరంతరం





కట్టుబడి ఉందని కమిషనర్ స్పష్టం చేశారు.

# సిద్దాపూర్ లో కట్టలు తెంచుకున్న ఆగ్రహం

- వరదలా జాతీయ రహదారిపైకి దూసుకొచ్చిన జనం..
- రెండున్నర గంటల పాటు నిలిచిన రాకపోకలు..
- ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాల మళ్లింపు..
- నిరసనకారులను అదుపు చేయలేకపోయినా పోలీసులు..
- జేఏసీ నాయకుల అరెస్ట్..

**కొత్తూర్ జులై 13 (ప్రజా జ్యోతి)** బివిన్నవించారు..వినతులూ అందించారు.. ధర్నాలు చేశారు.. ర్యాలీలూ నిర్వహించారు.. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. ప్రజలు వ్యతిరేకిస్తున్నా తన పంతా మార్చుకోని ప్రభుత్వం తీరుపై ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు పెల్లుబీకాయి.. పార్టీలకు అతీతంగా నేతలు చేతులు కలిపారు.. మహా ధర్నాకు పిలుపునిచ్చారు.. 20 గ్రామాల ప్రజలు తరలివచ్చి జాతీయ రహదారిని దిగ్బంధించారు.. తమ కడుపు మంటను రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించేలా గట్టిగా నినదించారు. ఇది.. రంగారెడ్డి జిల్లా కొత్తూరు పురపాలక కేంద్రంలో సోమవారం చోటు చేసుకున్న ఘటన. వివరాల్లోకి వెళితే..సిద్దాపూర్ ఏకో టౌన్షిప్ (డంపింగ్ యార్డ్) ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 641 ను రద్దు చేయాలని కొంతకాలంగా ప్రభావిత ప్రాంతాలైన కొత్తూరు, కేశంపేట, మహేశ్వరం మండలాల్లోని సుమారు 20 గ్రాముల ప్రజలు అర్థించారు. అయిన ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లడంతో సొంత పార్టీ నేతలే తిరుగు బావుట ఎగురవేశారు. కలిసి వచ్చిన పార్టీల నేతలతో కలిసి జేఏసీ ఏర్పాటు చేశారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులను కలిశారు. నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నేతల వరకు వినతులు సమర్పించారు. గల్లీలు మొదలు తండాల్లో, పల్లెల్లో తిరుగుతూ ర్యాలీలు చేపట్టారు. చౌరస్తాల్లో ధర్నాలు నిర్వహించారు. అయిన ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లడంతో జనం తమ ఆవేశాన్ని అదుపు చేసుకోలేకపోయారు. ఫలితంగా..

**ఆర్టీవో కు వినతి సమర్పించాలని..**

చివరిసారిగా షాద్ నగర్ ఆర్టీవో కు వినతి పత్రం సమర్పించి తమ గోడు వెల్లబోసుకోవాలని జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం బాధిత గ్రామాల ప్రజలు సిద్దాపూర్ లో సమావేశమయ్యారు. జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, భాజపా నియోజకవర్గ ఇన్చార్జి అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గం ఇన్చార్జి రమేష్, సిపిఎం నాయకులు రాజు, సాయిబాబా,ఎల్ హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్, ఇతర ప్రజా సంఘాల నేతలు డంపింగ్ యార్డ్ వల్ల కలిగే అనర్థాలను మరోసారి ప్రజలకు వివరించారు. అనంతరం వాహనాల్లో ఆర్డీవో ఆఫీసుకు ర్యాలీగా తరలి వెళ్లేందుకు బయలుదేరారు.

**వాహనాలను అడ్డగించిన పోలీసులు**

పోలీసులు వాహనాల శ్రేణిని అడ్డగించడంతో నిరసనకారులు సిద్దాపూర్ నుంచి శేరిగూడ భద్రయ్యపల్లి వరకు పాదయాత్ర



నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి వాహనాల ద్వారా కొత్తూరు బైపాస్ కు చేరుకుని 44వ జాతీయ రహదారిని దిగ్బంధించారు. అనూహ్య పరిణామంతో కంగుతిన్న పోలీసులు నిరసనకారులను బలవంతంగా డీసీఎం వాహనాల్లో పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులంతా ఓచోట ఉండగా ఆందోళనకారులు మరో గ్రూపుగా విడిపోయి వైజంక్షన్ లో జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

**పోలీసులపై తిరగబడ్డ జనం**

నిరసనకారులను అదుపు చేసే క్రమంలో ఒకానొక సమయంలో గిరిజన మహిళలు పోలీసులపై తిరగబడ్డారు. పురుషులను పోలీసులు లాక్కుని వెళుతుండగా వెనక నుండి పోలీసులను మహిళలు అదుపు చేయడం కనిపించింది. ఓ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రోడ్డుపై బోర్లా పడిపోయాడు. ఆగ్రహించిన పోలీసులు మీడియా ప్రతినిధులను సైతం వాహనాల్లో ఎక్కించి స్టేషన్ కు తీసుకెళ్లారు. మొత్తంగా రెండున్నర గంటల పాటు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

# ఉవ్వెత్తున ఎగసిన ప్రజా నిరసన

**గంటల తరబడి జాతీయ రహదారి దిగ్బంధం**

**641జీవో రద్దయ్యే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేసిన జేఏసీ**

**కొత్తూర్ జులై 13 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలం సిద్ధాపూర్ శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన ఏకో టౌన్‌షిప్, భారీ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మన గ్రామాలను మనం కాపాడుకుందాం అనే నినాదంతో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ఇచ్చిన పిలుపునకు పరిసర గ్రామాల ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. యువకులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా వేలాది సంఖ్యలో ప్రజలు ఈ నిరసన పోరాటంలో భాగస్వాములయ్యారు.సిద్ధాపూర్ నుండి ప్రారంభమైన భారీ నిరసన ర్యాలీ మండల కేంద్రానికి చేరుకుంది. నిరసనకారులు ఒక్కసారిగా ఎన్ హెచ్ 44 (హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారి) పైకి దూసుకెళ్లి రోడ్డుపై బైఠాయించారు. దీంతో జాతీయ రహదారి పూర్తిగా స్తంభించిపోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించి, నిరసనకారులను శాంతింపజేసేందుకు శతవిధాలా ప్రయత్నించారు.గంటల తరబడి సాగిన హైవే దిగ్బంధం అనంతరం, నిరసనకారులు ర్యాలీగా కొత్తూరు ఎంఆర్ఓ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆర్డీవో సరితకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కమిటీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...



వ్యవసాయ ఆధారితమైన ఈ ప్రాంతంలో భారీ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమై, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిసర గ్రామాల ప్రజల జీవితాలను అతలాకుతలం చేసే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.

# కాలుష్య కారక డంపింగ్ యార్డ్ ను పచ్చని పొలాల్లోకి తరలించొద్దు..!8

**జీవో 641 రద్దు చేయాలంటూ డిమాండ్**

**జాతీయ రహదారిపై ధర్నా**





**నందిగామ, జూలై 13(ప్రజాజ్యోతి):** జీవో నెంబర్ 641ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్, కోడిచెర్ల, ఎస్బి పల్లి తండా గ్రామస్తులు, నాయకులు వందలాదిగా 44వ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. దీంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామైంది, సిద్ధాపూర్ గ్రామ పరిధిలో పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను వ్యతిరేక జేఏసీ ఆధ్వర్యంలో సమావేశమైన అక్కడి నుండి నేరుగా 44వ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రభుత్వ ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 641 రద్దు చేసి చేసేవరకు ఆందోళనలు ఉదృతం చేస్తామని అన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల పచ్చని పంట పొలాల్లో నీళ్లు కాలుష్యం అవుతాయని, పొలాలే జీవనాధారంగా బ్రతికే తమకు బ్రతుకు భారమవుతుందని రైతులు అన్నారు. ఆందోళన చేస్తున్న గ్రామస్తులను రైతులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# కీరవాణి చేతుల మీదుగా వాయిస్ క్లినిక్ ప్రారంభం

**హైదరాబాద్, జూలై 13 (విశాల తెలంగాణ)** : గాయకులు, కళాకారులు, ఉపాధ్యాయులు, బ్రాడ్‌కాస్టర్లు తదితర వాయిస్ ప్రొఫెషనల్స్ కోసం కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక 'కాంటినెంటల్ వాయిస్, పెర్ఫార్మెన్స్ క్లినిక్'ను ఆస్కార్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ ఎం.ఎం.కీరవాణి, కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా.గురు ఎన్.రెడ్డి, పద్మశ్రీ శోభా రాజు సమక్షంలో



ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గురు ఎన్.రెడ్డి వాయిస్ శిక్షణ, స్పీచ్ థెరపీ ప్రాధాన్యాన్ని వివరించగా, కీరవాణి వాయిస్ సంరక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక కేంద్రాల అవసరాన్ని కొనియాడారు. అనంతరం ఈఎన్‌టీ, లారింజాలజీ విభాగం ఆధ్వర్యంలో 70 మందికి పైగా ఔత్సాహిక గాయకులు, వాయిస్ ప్రొఫెషనల్స్‌కు వర్క్‌షాప్ నిర్వహించారు. డా.దుష్యంత్ గణేశుని, డా.రేష్మి అన్నా అలెక్స్ వాయిస్ హైజీన్, మాడ్యులేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# రామంతాపూర్ "భజరంగ్ వ్యాయామశాల "అభివృద్ధికి రూ.90 లక్షల నిధులు.

**అధునాతన జిమ్ పరికరాలు, అదనపు గదుల నిర్మాణం, బోర్, ఇతర మౌలిక సదుపాయాలు**

**వ్యాయామశాల నిర్వాహకులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై13,(ప్రజాజ్యోతి)** రామంతాపూర్ లోని పురాతన భజరంగ్ వ్యాయామశాలకు మంచి రోజులు వచ్చాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకున్నారు.రామంతాపూర్ ప్రాంతంలోని భజరంగ్ వ్యాయామశాల యువకులకు



గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఏకంగా రూ.90 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులలో రూ.48 లక్షలతో వ్యాయామశాలలో జిమ్ పరికరాల కొనుగోలు, మరో రూ.42 లక్షలతో అదనపు గదుల నిర్మాణం, బోర్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. భజరంగ్ వ్యాయామశాల నిర్వాహకులకు సోమవారం పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందచేశారు.కార్యక్రమంలో రవీందర్ రెడ్డి,బుద్రా నరసింహ దయాకర్ రెడ్డి,జనార్ధన్,జి. రమేష్ ప్రసాద్, ఆనంద్,మధు లఖన్,ఎస్ రమేష్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ రఫిక్ వళ్ళపు శ్రీకాంత్ యాదవ్,నామ్ రాజీ రెడ్డి,జలీల్ పాషా,సచిన్,సతీష్ గౌడ్,బుల్లెట్ అశోక్,చింటు పాల్గొన్నారు

# వాయిస్ ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక వాయిస్ క్లినిక్

**హైదరాబాద్, జూలై 13 (ప్రజా జ్యోతి):** కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో గాయకులు,



కళాకారులు, ఉపాధ్యాయులు, బ్రాడ్‌కాస్టర్లు తదితర వాయిస్ ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక 'కాంటినెంటల్ వాయిస్, పెర్ఫార్మెన్స్ క్లినిక్'ను ఆస్కార్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ ఎం.ఎం.కీరవాణి, కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా.గురు ఎన్.రెడ్డి, పద్మశ్రీ శోభా రాజు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గురు ఎన్.రెడ్డి వాయిస్ శిక్షణ, స్పీచ్ థెరపీ ప్రాధాన్యాన్ని వివరించగా, కీరవాణి వాయిస్ సంరక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక కేంద్రాల అవసరాన్ని కొనియాడారు. అనంతరం ఈఎన్‌టీ, లారింజాలజీ విభాగం ఆధ్వర్యంలో 70 మందికి పైగా ఔత్సాహిక గాయకులు, వాయిస్ ప్రొఫెషనల్స్‌కు వర్క్‌షాప్ నిర్వహించారు. డా.దుష్యంత్ గణేశుని, డా.రేష్మి అన్నా అలెక్స్ వాయిస్ హైజీన్, మాడ్యులేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# ఇందిరానగర్‌లో నిలిచిపోయిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు

పరిశీలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్,జూలై13,(ప్రజా జ్యోతి):** నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ ప్రవేశ ద్వారం వద్ద సుమారు 100 మీటర్ల మేర నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు పనులు కొనసాగుతున్న సమయంలో డ్రైనేజ్ పైపులైన్లు పగిలిపోవడంతో పనులకు అంతరాయం ఏర్పడింది. అనంతరం కొత్త డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది.ఆ తర్వాత రోడ్డు నిర్మాణానికి సంబంధించిన లెవెల్ సమస్యలు తలెత్తడంతో అధికారులు పనులను తాత్కాలికం గా నిలిపివేశారు. ఈ విషయంపై స్థానిక కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో చర్చించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మరో రెండు రోజుల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ అధ్యక్షులు అలీమ్ భాయ్, చంద్రశేఖర్, సంజన్న, కట్ట బుచ్చన్న గౌడ్, జహీర్ భాయ్, అహ్మద్, ఈశ్వర్, శ్రీధర్, అఫ్సర్, ముదసిర్ తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో తంగడపల్లి.. పట్టించుకోని విద్యుత్ శాఖ

రెండేళ్లుగా లైన్‌మెన్ లేక విద్యుత్ సమస్యలు
అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.. ఆందోళనకు హెచ్చరిక



**చేవెళ్ల జూలై 13(ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో తంగడపల్లి గ్రామం అంధకారంలో మగ్గుతోంది. గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సరఫరా కూడా స్తంభించడంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి రెండేళ్లుగా శాశ్వత లైన్‌మెన్‌ను నియమించకపోవడమే ఈ దుస్థితికి కారణమని గ్రామస్తులు మండిపడుతున్నారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. చిన్నపాటి వైరు తెగినా, ఫ్యూజ్ దెబ్బతిన్నా వెంటనే మరమ్మతులు చేసే పరిస్థితి లేక ప్రజలు పక్క గ్రామాల లైన్‌మెన్లపై ఆధారపడాల్సి వస్తోందని వాపోతున్నారు. వారు కూడా సకాలంలో స్పందించకపోవడంతో సమస్యలు మరింత జఠిలంగా మారుతున్నాయని చెబుతున్నారు. గ్రామానికి శాశ్వత లైన్‌మెన్‌ను నియమించాలని పలుమార్లు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి గ్రామానికి లైన్‌మెన్‌ను నియమించడంతో పాటు నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధిత బిజెపి కార్యకర్తకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి,జులై13 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త గొర్రె మల్లేష్ గత కొంతకాలంగా బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బిజెపి యువ నాయకుడు ఎండి.ఆరీఫ్ సోమవారం వెంకటాపూర్‌లోని మల్లేష్ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.తదనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎండి ఆరీఫ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి,జర్నలిస్ట్ యాదగిరి,ఎండి కుత్బుద్దీన్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాచొరవతోనే అభివృద్ధి సాధ్యం

- సొంత ఖర్చుతో రోడ్డు.. గోపాల్ రెడ్డిని ప్రశంసించిన ఎమ్మెల్యే
- పామెనలో బీటీ రోడ్డు ప్రారంభం.. సీసీ రోడ్డుకు శంకుస్థాపన.. ఇందిరమ్మ ఇంటి ప్రారంభం




**చేవెళ్ల జూలై 13(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించడంతో పాటు ప్రజా ప్రతినిధులు సొంతంగా ముందుకొస్తేనే గ్రామాలు, పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. పామెన వార్డు ప్రజల సౌకర్యార్థం రూ.25 లక్షల సొంత నిధులతో బీటీ రోడ్డు నిర్మించిన పామెన వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో సోమవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తన సొంత నిధులతో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సాధారణ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని, మున్సిపాలిటీల అభివృద్ధికి విడుదల చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు బాధ్యతగా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గోపాల్ రెడ్డి చేపట్టిన రోడ్డు నిర్మాణం ప్రజాసేవకు నిదర్శనమని ప్రశంసించారు. రానున్న రోజుల్లో చేవెళ్ల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాము గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి, మండల కార్యదర్శి ఎర్రగోపాల్ యాదవ్, విజయ్, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, యాదయ్య గౌడ్, వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం -- మహాదేవపురం

మహాదేవపురం పరిధిలోని ఖైలాష్ హిల్స్ నూతనంగా నిర్మించిన శ్రీ శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ సందేశ్ రెడ్డి, పీవీ రాజు గార్ల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు.



**కత్బుల్లాపూర్ జులై 13(ప్రజాజ్యోతి)** ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్య సౌభాగ్యాలతో సుభిక్షంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సిద్దనోల సంజీవరెడ్డి,గంగుల అంజలి యాదవ్ , రాంచేందర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి,కృష్ణ రెడ్డి, నరేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, మహేష్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# రోడ్డు అక్రమణలను అడ్డుకోండి.

జోనల్ కమిషనర్ కి సిపిఐ వినతిపత్రం.




**కత్బుల్లాపూర్ జులై 13(ప్రజాజ్యోతి )** కుత్బుల్లాపూర్ జోనల్ పరిధిలోని చింతల్ సర్కిల్ మరియు మహాదేవపురం,గాజులరామారం సర్కిల్లోలో రోడ్డులను ఆక్రమించుకుంటూ నిర్మాణాలు సాగిస్తున్నారని దానివల్ల రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ విషయాన్ని గతంలో కూడా అన్ని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆఫీసులలో వినతిపత్రం ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోలేదని కావున వెంటనే రోడ్లు ఆక్రమణ కు గురికాకుండా చర్యలు తీసుకోవాలని నేడు సిపిఐ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ని కోరడం జరిగింది. ముఖ్యంగా జగద్గిరిగుట్ట పరిధిలోని పైప్లైన్ రోడ్ సిపిఐ ఆఫీస్ లైన్ బీరప్ప నగర్ కొత్తగా వేసినటువంటి రోడ్డులపై నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో మున్సిపల్ సిబ్బంది తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం వల్ల మళ్లీ అవి ఇప్పుడు శాశ్వత నిర్మాణాలుగా మారే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే మరోసారి అలాంటి నిర్మాణాలు కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ విషయాలపై స్థానిక సిబ్బందికి తెలిసినప్పటికీ చర్యలు తీసుకోవట్లేదని, దానిపై ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయని స్థానిక సిబ్బంది వారికి సహకరిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని కాబట్టి ప్రభుత్వం పైన చెడ్డ పేరు రాకుండా ఎలాంటి పక్షపాతం లేకుండా విధులను సక్రమంగా నిర్వహిస్తే ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉండవని జోనల్ కమిషనర్ కి చెప్పడం జరిగింది. అలాగే రాగి నారాయణ రెడ్డి నగర్ లో బాక్స్ నాలను నిర్మించే సమయంలో రోడ్డును తవి వదిలేయడం వల్ల ప్రజలకు వెళ్లడానికి తీవ్ర అసౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు సదానంద సహదేవరెడ్డి వెంకటేష్ కొండయ్య శ్రీనివాస్ జంబ రీ మహేష్ యాగంటి తదితరులు పాల్గొన్నారు.

# టీజీ-20 విజేతలకు గ్రావ్టన్ క్వాంటా ఈ-బైక్‌లు



**హైదరాబాద్, జూలై 13 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ యువ క్రికెటర్ల ప్రతిభను ప్రోత్సహించడం గర్వకారణమని గ్రావ్టన్ మోటార్స్ సీఈఓ పర్శురామ్ పాకా అన్నారు. ఇటీవల శ్రీనిధి యూనివర్సిటీ టీజీ-20 టోర్నమెంట్ ముగింపు సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన గ్రావ్టన్ మోటార్స్ నాలుగు గ్రావ్టన్ క్వాంటా ఎలక్ట్రిక్ ఈ-బైక్‌లను అత్యుత్తమ ఆటగాళ్లకు బహుమతిగా అందజేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో అన్విత ఖమ్మం ఏసెస్‌కు చెందిన వేద్ రెడ్డి అమిస్తాపురం(ఎమర్జింగ్ ప్లేయర్), మిక్కిల్ జైస్వాల్(బెస్ట్ క్యాచ్), కరీంనగర్ డైమండ్స్ ఆటగాడు తన్మయ్ అగర్వాల్ (పవర్ ప్లేయర్), హైదరాబాద్ ఈ-చాంపియన్స్‌కు చెందిన గణేష్ గడుగు(ప్రామిసింగ్ డిస్ట్రిక్ట్ ప్లేయర్) ఒక్కొక్కరు గ్రావ్టన్ క్వాంటా ఈ-బైక్‌ను అందుకున్నట్లు చెప్పారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి, పోచమ్మ దేవస్థానము" నూతన కమిటీ ఎన్నిక



**కుత్బుల్లాపూర్ జులై 13(ప్రజా జ్యోతి )** 128 - చింతల్ డివిజన్ ఎన్ ఎల్ బి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం మరియు పోచమ్మ దేవస్థానం నూతన కమిటీ సభ్యులు" పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పివిప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆలయ కమిటీ సభ్యులకు ముందుగా నా శుభాకాంక్షలు. ఆలయ అభివృద్ధిలో కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ ఎం.బసవరాజ్, సలహాదారులు జేమ్స్, ఆకుల ప్రభాకర్ గుప్తా, ప్రెసిడెంట్ వేముల నాగరాజు గుప్తా, వైస్ ప్రెసిడెంట్ గుంజరి నరేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వెంకటేష్, జనరల్ సెక్రెటరీ జి.క్రిష్ణ, ట్రెజరర్ వి.కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం -- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంచినీటి సమస్యతో వచ్చిన స్థానికుల ఫిర్యాదుపై సంబంధిత వాటర్ వర్క్స్ జీఎం శ్రీమతి మాధవి ఫోన్‌లో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా జగద్గిరిగుట్ట లో పార్కు ఏర్పాటు గురించి వచ్చిన స్థానికుల వినతి మేరకు సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి తగు చర్యలను తీసుకోవాలని అధికారులను కోరారు, అలాగే ఇతర ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా అధికారులకు సూచించారు. అదేవిధంగా పలువురు స్థానికులు తమ కుటుంబాల్లో జరగనున్న వివిధ శుభకార్యాలకు మరియు దేవాలయాలకు సంబంధించిన సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అందజేసి, కార్యక్రమాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతో ఆరోగ్యం

మున్సిపాలిటీ ఛైర్మన్ జాం. రవి



**శామీర్ పేట్, జూలై 13,(ప్రజాజ్యోతి)** నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం. రవి అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఈ మాత్రలు వేయడం వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు తగ్గి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్, మెడికల్ ఆఫీసర్ డా. స్వర్ణలత, ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారెడ్డి, ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో గాలిలో కలిసిన నిండు ప్రాణం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై13(ప్రజాజ్యోతి)** ఆర్టీసీ బస్సు లో ప్రయాణం సురక్షితమని, ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చుతుందని ఆర్టీసీ సంస్థకు ఒక మంచి గుర్తింపు ఉంది.కానీ కొందరు ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యం ఫలితంగా నిండు ప్రాణాలు బలి కావడమే కాకుండా,ఆ కుటుంబ సభ్యులు మొత్తం రోడ్డున పడుతున్నారు,ఒకరోజు సాయంత్రం సమయంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి హయత్ నగర్ బస్ స్టేషన్ లోకి ఓ ఆర్టీసీ బస్సు చేరుకునే క్రమంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బస్ స్టేషన్ లోకి మలుపు తిప్పుకునే క్రమంలో సదరు బస్సు డ్రైవర్ చెవి వద్ద ఫోన్ పెట్టుకుని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ముందుకు వెళుతున్నాడు,ఏదైనా అనుకోని ప్రమాదం చోటుచేసుకుని ప్రాణ నష్టం వాటిల్లితే బాధ్యత ఎవరు వహిస్తారని అక్కడ ఉన్న ప్రయాణికులు అనుకోవడం జరిగింది. సోమవారం హయత్ నగర్ లో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదమే ఇందుకు సాక్ష్యం.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ సూర్య నగర్ కాలనీలో నివసిస్తున్న చౌడబోయిన ఆదినారాయణ(35) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఇసుక పని కోసం ఆటోనగర్ వెళ్లి తిరిగి ఇంటికి చేరుకునే క్రమంలో విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్డులో ఆదినారాయణ తన స్ప్లెండర్ ప్లస్ బైక్( టీఎస్07 జి డబ్ల్యు 2704) పై వెళుతుండగా వెనుక వైపు నుండి అతివేగంగా నిర్లక్ష్యంగా దూసుకు వచ్చిన ఆర్టీసీ బస్సు ( టీఎస్04 జెడ్ 0260) డ్రైవర్ బైక్ ను వెనుక వైపు నుండి బలంగా ఢీకొట్టడంతో అతడు రోడ్డుపై పడిపోయాడు.ఈ క్రమంలో ఆర్టీసీ బస్సు వెనుకటైరు ఆదినారాయణ తల మీద నుండి వెళ్లడంతో తలకు తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఆదినారాయణ భార్య పుణ్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఆదినారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



# రాయదుర్గం లో విషాదం

### తల్లిదండ్రుల గొడవలతో మనస్తాపం
### 15 ఏళ్ల బాలుడు ఆత్మ హత్య

**శేరిలింగంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి):** రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం నెలకొంది. తల్లిదండ్రుల మధ్య నిరంతరం జరిగే గొడవలతో తీవ్ర మనస్తాపానికి గురైన 15 ఏళ్ల బాలుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలి రాజీవ్ నగర్ వడ్డెర బస్తీలో ఎల్లయ్య అనే వ్యక్తి తన భార్య, కుమారుడు మోహన్, కూతురితో కలిసి నివసిస్తున్నాడు. ఎల్లయ్య దంపతులు నిర్మాణ రంగంలో కార్మికులుగా పనిచేస్తుండగా, మోహన్ గచ్చిబౌలిలోని ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అయితే, మోహన్ తల్లిదండ్రుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి.ఈ క్రమంలోనే శనివారం రాత్రి తండ్రి ఎల్లయ్య మద్యం సేవించి ఇంటికి వచ్చి, భార్యతో మళ్లీ గొడవకు దిగాడు. తల్లిదండ్రుల మధ్య జరుగుతున్న గొడవను ఆపేందుకు మోహన్ ప్రయత్నించాడు. ఎందుకు గొడవ పడుతున్నారంటూ తండ్రిని వారించబోగా, ఆగ్రహానికి గురైన ఎల్లయ్య కుమారుడిని తీవ్ర పదజాలంతో దూషించాడు. తండ్రి ప్రవర్తనతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలుడు, ఇక మీరు మారరా అంటూ కోపంతో సమీపంలోనే ఉన్న తన అమ్మమ్మ ఇంటికి వెళ్ళిపోయాడు.కొంత సమయం తర్వాత కుమారుడిని వెతుక్కుంటూ తల్లి అమ్మమ్మ ఇంటికి వెళ్ళింది. అక్కడ గదిలోకి వెళ్లి చూడగా, మోహన్ ఇంట్లోని ఐరన్ రాడ్‌కు చీరతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని కిందికి దించి, చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రపంచంలో కుటుంబాలకు అత్యంత అనుకూలమైన విమానాశ్రయంగా శంషాబాద్ విమానాశ్రయం ఒకటి

### 4వ స్థానం అవార్డును అందుకున్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం

**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ సోమవారం ప్రకటించిన ప్రకారం, యునైటెడ్ కింగ్డము చెందిన ప్రముఖ ట్రావెల్ ఎక్స్ పీరియన్స్ ప్రొవైడర్ అట్రాక్షన్ టికెట్స్. కామ్ విడుదల చేసిన ప్రపంచ ర్యాంకింగ్స్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలో కుటుంబాలకు అత్యంత అనుకూలమైన ఎమానాశ్రయాల జాబితాలో 4వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జాబితాలో స్థానం సంపాదించిన రెండు భారతీయ విమానాశ్రయాల్లో శంషాబాద్ విమానాశ్రయం ఒకటి. ఈ గుర్తింపు అట్రాక్షన్ టికెట్స్.కామ్ 'హ్యాపియెస్ట్ ఎయిర్పోర్ట్స్ ర్యాంకింగ్ లో భాగంగా లభించింది. ఈ అధ్యయనంలో ప్రపంచవ్యాప్తంగా 140కు పైగా విమానాశ్రయాలను కుటుంబాలకు అనుకూలమైన తొమ్మిది ప్రధాన ప్రమాణాల ఆధారంగా విశ్లేషించారు. హైదరాబాద్ విమానాశ్రయం 20 మార్కులకు గాను 18.5 మార్కులు సాధించింది. ఈ మూల్యాంకనంలో గూగుల్ సమీక్షల రేటింగ్లు, పిల్లల ఆట స్థలాలు, కుటుంబాల కోసం ప్రత్యేక భద్రతా తనిఖీ లేన్లు, శిశు సంరక్షణ (బేబీ-చేంజింగ్) సదుపాయాలు, బేబ్ స్ట్రోలర్ సేవలు, విశ్రాంతి మరియు నిద్ర కోసం ప్రత్యేక ప్రాంతాలు, వై-ఫై నాణ్యత, విమానాశ్రయ విస్తీర్ణం, అలాగే న్యూరోడైవర్జెంట్ ప్రయాణికులకు అందించే సౌకర్యాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ తొమ్మిది ప్రమాణాలపై ప్రతి విమానాశ్రయానికి 20 మార్కులలో స్కోరు కేటాయించగా, 2026 మే నెలలో నిర్వహించిన డేటా విశ్లేషణ ఆధారంగా తుది ర్యాంకింగు రూపొందించారు.





శంషాబాద్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ సీఈఓ శ్రీ కదిర్ కదిరవన్ మాట్లాడుతూ ప్రపంచంలో కుటుంబాలకు అత్యంత అనుకూలమైన విమానాశ్రయాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం శంషాబాద్ విమానాశ్రయానికి గర్వకారణం. ఆధునిక ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన, ఆలోచనాత్మకమైన, అందరికి అందుబాటులో ఉండే ప్రయాణ అనుభవాన్ని అందించాలనే మా నిరంతర నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనం. పిల్లలకు అనుకూలమైన సదుపాయాల నుంచి కుటుంబాలకు వ్యక్తిగత సహాయ సేవల వరకు ప్రతి అంశాన్ని మరింత సౌకర్యవంతమైన, సాఫీగా పొగ మరియు చిరస్మరణీయమైన ప్రయాణ అనుభవాన్ని అందించేలా రూపొందించాము. ఈ గుర్తింపు ప్రపంచ స్థాయి ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే మా సంకల్పాన్ని మరింత బలపతం చేస్తుంది. ఆధునిక ప్రయాణికుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా నిరంతరం ఆవిష్క రణలు చేస్తూ, సేవలను మెరుగుపరుస్తూనే ఉంటాము అని తెలిపారు.

# తండ్రి కష్టమే స్ఫూర్తిగా 550 ర్యాంక్ సాధించిన తనయుడు

### జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆల్ ఇండియా 550వ ర్యాంక్ సాధించిన పోలీస్ కానిస్టేబుల్ కుమారుడు నర్ర రోహిత్

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 13 (ప్రజాజ్యోతి)** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సివిల్ సప్లైస్ విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నర్ర ప్రభాకర్ కుమారుడు నర్ర రోహిత్ ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఆల్ ఇండియా 550 వ ర్యాంక్ సాధించి జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచాడు.ఇప్పటికే జేఈఈ మెయిన్స్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రోహిత్,లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించి జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో దేశవ్యాప్తంగా 550వ ర్యాంకును సాధించాడు. ఈ విజయంతో దేశంలోని ప్రతిష్టాత్మక ఢిల్లీ ఐఐటీలలో ఇంజినీరింగ్ విద్యను అభ్యసించే అవకాశాన్ని పొందనున్నాడు.తండ్రి పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబం కోసం పడుతున్న కష్టాన్ని దగ్గరగా చూసిన రోహిత్, చదువే తన జీవితాన్ని మార్చే మార్గమని నమ్మి అంకితభావంతో సిద్ధమయ్యాడు.అతని కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కలిసి ఈ అద్భుత విజయానికి కారణమయ్యాయి.నర్ర రోహిత్ సాధించిన ఈ ఘన విజయంపై తెలంగాణ డీజీ (లా అండ్ ఆర్డర్) శ్రీ మహేష్ భగవత్, ఐపీఎస్, అలాగే తెలంగాణ సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ హర్షం వ్యక్తం చేశారు. రోహిత్‌ను, ఆయన తండ్రి నర్ర ప్రభాకర్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పోలీస్ సిబ్బంది కుటుంబాల పిల్లలు కూడా కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో అత్యుత్తమ విజయాలు సాధించగలరని నర్ర రోహిత్ నిరూపించాడని వారు పేర్కొన్నారు. ఈ విజయం పోలీస్ కుటుంబాలకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభినందించారు.



# బాలానగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

### అపోహలను వీడి అధికారులకు సహకరించండి
### ప్రజలకు, రాజకీయ నాయకులకు కలెక్టర్ పిలుపు
### నియోజకవర్గం పరిధిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిబంధనల మేరకు ఎస్ఐఆర్ నిర్వహించాలని అధికారులకు ఆదేశం



**బాలానగర్, జూలై 13 (ప్రజా జ్యోతి) :** ప్రజల్లో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర పరిశీలన) ప్రక్రియపై నెలకొన్న అపోహలను నివృత్తి చేయడం, ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సోమవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో గాంధీ విగ్రహం సమీపంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రక్రియ నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల ధృవీకరణ, అనుసరిస్తున్న విధానాలపై అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లోనే కాకుండా రాజకీయ నాయకుల్లో కూడా కొన్ని అపోహలు, సందేహాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి అపోహలను తొలగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు అందించే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించి వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరుకూ ఇబ్బంది కలగకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కూడా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, తప్పుడు ప్రచారాలకు తావివ్వకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం బూత్ స్థాయి అధికారులకు పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి అర్హులైన ఓటరును చేరుకోవడం, అవసరమైన సమాచారం అందించడం, ఎలాంటి వివక్ష లేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించడం, ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మత్స్యకారుల కమిటీ ఉపాధ్యక్షుడు, బాలనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగిస్తూ, పారదర్శకంగా ఓటరు జాబితా సమగ్ర పరిశీలన చేపట్టాలన్న సందేశంతో జిల్లా కలెక్టర్ చేసిన ఈ పర్యటనకు స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# భైరి ప్రశాంత్ చేతుల మీదుగా ఘనంగా నూతన షాపు ప్రారంభం

**కొంపల్లి, జూలై 13న్యూస్ :-(ప్రజాజ్యోతి)** కొంపల్లి డివిజన్ పరిధిలోని అర్బన్ మార్ట్ నూతన శాఖను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి భైరి ప్రశాంత్ గౌడ్,
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. అనంతరం వారు షాపులోని ఉత్పత్తులను పరిశీలించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భైరి ప్రశాంత్ మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. వ్యాపారం అభివృద్ధి చెంది మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. షాపు నిర్వాహకులు మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు,స్నేహితులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# పంచదాయిలను ఒకే కులం గా గుర్తించే ప్రక్రియకు శ్రీకారం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 13(ప్రజాజ్యోతి)** కులాన్నే మాయం చేసే కుట్రలతో తీవ్ర ఆందోళనకు గురైన విశ్వకర్మ జాతి విశ్వబ్రాహ్మణులకు నిజంగా ఇది శుభవార్తే! కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణనలో విశ్వబ్రాహ్మణ కుల ప్రస్తావన లేకపోవడంతో కార్యాచరణకు దిగిన విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడమే కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లింది. ఐదు వృత్తులను వేర్వేరు కులాలుగా గుర్తించారని, దీని వల్ల అన్ని విధాలా నష్టపోతున్నామని వివరించింది.విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల సమస్యను పరిష్కరించాలని అక్కడే ఉన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లను సీఎం ఆదేశించారు.ఈ మేరకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ బృందం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసింది.విభజించబడిన 5 వృత్తులను తిరిగి ఒక్కటిగా గుర్తించాలని కోరింది.వెంటనే మంత్రి పొన్నం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు ఫోన్ చేసి విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సమస్యను పరిష్కరాల్సిందిగా ఆదేశించారు.ఆ వెంటనే జేఏసీ బృందం ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయానికి వెళ్లి చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు తిరుమల సురేందర్, రాపోలు జయప్రకాశ్‌లను కలిసి ఐదు వృత్తులను గతంలో లాగే విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేసింది.సమస్యను సావధానంగా విన్న చైర్మన్ నిరంజన్ వచ్చే వారం జరిగే బీసీ కమిషన్ సమావేశంలో ఈ మేరకు చర్చించి ఆమోదిస్తామని, ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు. విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ బృందంలో దేవరకొండ కాళిదాస్, భూంపల్లి రాజమౌళి చారి, కాంగ్రెస్ పార్టీకి చెందిన భువనగిరి చైర్‌పర్సన్ తంగళ్లపల్లి రవికుమార్, విశ్వకర్మ ఫౌండేషన్ చైర్మన్ అద్లూరి రవీంద్రా చారి, వేదాస్ అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్

**కొంపల్లి జూలై 13 న్యూస్:-(ప్రజాజ్యోతి)** దూలపల్లి డివిజన్ పరిధిలోని బిఎల్ఓలు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ సర్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీ కౌన్సిలర్ కిరణ్ బూతు లెవల్ అధికారులు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ...ఓటర్ల నమోదు ప్రక్రియను బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా, నిష్పక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాటులకు తావులేకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని అధికారులను కోరారు. ప్రజలకు బి ఎల్ ఓ లు అందజేసే ఎన్యుమరేషన్ ఫారంలను సక్రమంగా పూర్తి చేసి సమర్పించాలని తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు నీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ

# ఛత్రోంకి గూంజ్ కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలపై గళమెత్తిన ఎన్ఎస్‌యూఐ

**విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తాం**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, జూలై 13 (ప్రజా జ్యోతి) :** "భారత విద్యా వ్యవస్థ ఐసీయూలో ఉంది.. విద్యను కాపాడితేనే దేశ భవిష్యత్తు సురక్షితం" అంటూ విద్యార్థులతో ముఖాముఖి సమావేశం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు "ఛత్రోంకి గూంజ్" కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్ ప్రాంతంలోని వైఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, దేశ విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, పోటీ పరీక్షల నిర్వహణలో నెలకొన్న సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత పన్నెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షల్లో పదేపదే పేపర్ లీకులు చోటుచేసుకోవడం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో తీవ్రమైన జాప్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయని, వేలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విషాదకరమని పేర్కొంటూ, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు ఎన్ఎస్‌యూఐ, ఇండియన్ యూత్ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫ్రంటల్ విభాగాలు కలిసి "ఛత్రోంకి గూంజ్" ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

ప్రధాన డిమాండ్లు పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, భద్రత కల్పించేలా పటిష్టమైన తనిఖీ వ్యవస్థతో బాధ్యతాయుత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా




చేయాలి. పేపర్ లీక్ మాఫియాతో ఉన్నారని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. అన్ని పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం ప్రతి ఏడాది ముందుగానే వార్షిక పరీక్షల క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నియామక ప్రక్రియ పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాయకులు ఎం. సాయికిరణ్, సాద్విక్, ఇమ్మాన్యుయేల్, భానురెడ్డి, నవీన్, వికాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ సమావేశంలో విద్యా వ్యవస్థలో సంస్కరణలు, పోటీ పరీక్షల పారదర్శక నిర్వహణ, ఉద్యోగ నియామకాల వేగవంతం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# ఎన్‌సీఎస్‌సీ ద్వారా గత రెండేళ్లలో పరిష్కారమైన కేసులు 60,000కు మాటే:

**ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ శ్రీ కిషోర్ మక్వానా**

**ఆధునికీకరించిన ఎన్‌సీఎస్‌సీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన ఛైర్మన్**

**ఎన్‌సీఎస్‌సీ హైదరాబాద్ కార్యాలయ పరిధిలో 10,800కు పైగా ఫిర్యాదుల పరిష్కారం, బాధితులకు రూ.33.8 కోట్ల పరిహారం**

**హైదరాబాద్, 2026 జులై 13:** గడచిన రెండేళ్ల కాలంలో 60,000కు పైగా కేసులను పరిష్కరించి జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ (ఎన్‌సీఎస్‌సీ) చరిత్ర సృష్టించిందని ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ శ్రీ కిషోర్ మక్వానా అన్నారు. ఈ రోజు హైదరాబాద్ కవాడిగూడలో ఉన్న సీజీవో టవర్స్‌లో ఆధునికీకరించిన కమిషన్ రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఎస్‌సీ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాంచందర్, ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి శ్రీ గుడే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు న్యాయాన్ని అందించేందుకు, వారి హక్కులను పరరక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌సీఎస్‌సీ కార్యాలయాలు కృషి చేస్తున్నాయని తెలియజేశారు. రాజ్యాంగంలోని 338 అధికరణకు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కమిషన్ పనిచేస్తోందని తెలియజేశారు. గత 75 ఏళ్లుగా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణకూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా గడచిన రెండేళ్లలో 60,000కు పైగా కేసులను పరిష్కరించామనీ, ఇది కమిషన్ చరిత్రలోనే అత్యధికమని ఆయన తెలియజేశారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, హక్కుల రక్షణ ముఖ్యమైన అంశాలని ఛైర్మన్ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుదారునికి సకాలంలో న్యాయం అందించాలనే డాక్టర్ అంబేద్కర్ కలను సాకారం చేసేందుకు కమిషన్ కట్టుబడి ఉంటుందని చెప్పారు. జవాబుదారీతనాన్ని పెంచేందుకు కమిషన్లో అమలు చేస్తున్న బలమైన, చట్టపరమైన యంత్రాంగాల గురించి ఎన్‌సీఎస్‌సీ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాంచందర్ వివరించారు. అవసరమైనప్పుడు నోటీసులను, సమన్లను జారీ చేయడానికీ, ఆదేశాలను పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడానికీ ఎన్‌సీఎస్‌సీకి పూర్తి అధికారాలున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రస్తుతం అందుతున్న ఆర్థిక సాయం గురించి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ అభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలని ప్రజా ప్రతినిధులు, విధాన రూపకర్తలను ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించడంలో, సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించడంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫిర్యాదు పరిష్కారంలో జాప్యాన్ని తొలగించడానికీ, సామర్థ్యాన్ని విస్తరించడానికీ డిజిటల్ సాధనాలను, ఆధునిక మౌలిక వసతులను ఉపయోగించుకొనేందుకు కమిషన్ కట్టుబడి ఉందని ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి గుడే శ్రీనివాస్ తెలియజేశారు. అసలైన లబ్ధిదారులకు ప్రయోజనాలు, చట్టపరమైన రక్షణ అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల మధ్య విస్తృత సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రాంతీయ శాఖ పనితీరు గురించి ఎన్‌సీఎస్‌సీ రాష్ట్ర



కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ జీ సునీల్ కుమార్ బాబు వివరించారు. 2024--2026 మధ్య కాలంలో అత్యుతమ పనితీరు కనబరిచిన శాఖల్లో హైదరాబాద్ ఒకటని ఆయన వెల్లడించారు. ఈ సమీక్షా కాలంలో 10,853 ఫిర్యాదులను పరిష్కరించి.. రాజ్యాంగ హక్కులను పరిరక్షించడడంలో హైదరాబాద్ కార్యాలయం కీలకపాత్ర పోషించింది. అదేవిధంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల (అట్రాసిటీ నిరోధక) చట్టంలోని నిబంధనల ప్రకారం బాధితులకు రూ.33.80 కోట్ల నష్టపరిహారాన్ని అందజేసింది. షెడ్యూలు కులాల హక్కుల తీవ్ర ఉల్లంఘనలకు సంబంధించిన 177 సుమోటో కేసులను నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుదారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులతో 127 చట్టబద్ధమైన విచారణలను కూడా నిర్వహించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, బ్యాంకింగ్ కార్పొరేషన్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ షెడ్యూలు కుల సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు**

**ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్**

రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి) పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ డిమాండ్ చేశారు.

సోమవారం శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.

విద్యను ప్రాథమిక హక్కుగా, సామాజిక సమానత్వానికి పునాదిగా భావించాల్సిన ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనబెట్టి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజుల పేరుతో ఒత్తిడి తీసుకువస్తున్నాయని, పరీక్షలకు అనుమతించకపోవడం, సర్టిఫికెట్లు నిలిపివేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా రంగానికి ఇచ్చిన హామీలు అమలులో కనిపించడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారంలో అవసరమైన చొరవ చూపడంలో విఫలమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలపై ప్రభుత్వం స్పందించకపోవడం ఆందోళనకరమని అన్నారు.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులు, సరైన మౌలిక వసతుల లేమి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ కనిపించకపోవడం వల్ల ఉన్నత విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేయడం వల్ల వారి చదువులు మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను కేవలం పరిపాలనా అంశాలుగా కాకుండా రాష్ట్ర



భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయ ప్రాధాన్యత అంశాలుగా ప్రభుత్వం పరిగణించాలని సూచించారు.

విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఏబీవీపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, ఈ నేపథ్యంలోనే జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యావేత్తలు ఈ బంద్‌కు మద్దతు తెలిపి ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సహనాన్ని పరీక్షించకుండా వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమాజంతో కలిసి ఏబీవీపీ మరింత ఉద్ధృత ఉద్యమాలను చేపడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,నగర కార్యదర్శి బత్తుల భరత్,వేణు,ప్రశాంత్,వినోద్, అజయ్,చరణ్ తదితరులు పాల్గొన్నారు..

# కస్తూర్బా గాంధీ విద్యార్థినీలకు 'ఏకరూప దుస్తులు' పంపిణీ

**తలకొండపల్లి,జూలై 13 ప్రజాజ్యోతి**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు సోమవారం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,ఐకెపి ఏపిఎం రామస్వామి,మండల ప్రజాప్రతినిధులు కలిసి విద్యార్థినిలకు 244 ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రులతో పాటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.ప్రభుత్వం పాఠశాలలకు అందించే సౌకర్యాలను,వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులందరూ చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.అనంతరం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్‌ను పాఠశాల యాజమాన్యం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్,ఓ రేణుక, మండల మహిళా సమైక్య అధ్యక్షులు మల్లమ్మ, కోశాధికారి శిరీష,రాములు,సీసీలు ద్వీప విజయలక్ష్మి,వసంత తదితరులు ఉన్నారు.




# ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో సమస్యలపై అఖిలపక్ష సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్

**బీఎల్ఓలకు బకాయిలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు విజ్ఞప్తి**

**బోయిన్ పల్లి,జూలై13.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్--2026 (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియ అమలులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ఓటర్లకు కలుగుతున్న ఇబ్బందులు, దరఖాస్తుల పరిశీలనలో ఎదురయ్యే సాంకేతిక అంశాలు తదితర విషయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, సులభంగా, న్యాయబద్ధంగా ఈ ప్రక్రియను అమలు చేయాలని పలు సూచనలు చేశారు.అదే విధంగా, కంటోన్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీూాం) కు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేసి, వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ అధికారులు కోరారు.ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో బీఎల్ఓల పాత్ర కీలకమని పేర్కొంటూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగుల నివారణ

**చంద్రధన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ**

**తలకొండపల్లి,జూలై 13 (ప్రజాజ్యోతి)** నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని చంద్రధన ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి అన్నారు.సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గట్టుఇప్పలపల్లి మెడికల్ ఆఫీసర్ సైదమ్మ,గ్రామ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నులిపురుగులపై అవగాహన నిర్వహించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు వేశారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..నులి పురుగుల ప్రభావంతో పిల్లల్లో రక్తహీనత,పోషకాల లోపం,ఆకలి లేకపోవడం,బలహీనత, ఆందోళన,కడుపునొప్పి,వికారం, విరేచనాలు బరువు తగ్గడం గ్రహించవచ్చన్నారు.నులి పురుగులతో పిల్లల శారీరక,మానసిక అభివృద్ధి కుంటుపడుతుందని,విషయ సంగ్రహణ దెబ్బతింటుందన్నారు.తద్వారా వారి అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి మెడికల్ ఆఫీసర్ సైదమ్మ,ఎంఎల్‌హెచ్‌పి నందిని,పిహెచ్ఎల్ చంద్రకళ,ఏఎన్ఎంలు స్వాతి,మాధవి గ్రామ నాయకులు తదితరులున్నారు.



# అపోహలు వీడండి ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగస్వాములు కండి

**ఓటర్లకు దిశా నిర్దేశం చేసిన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహాతో**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 13(ప్రజాజ్యోతి)** ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమం లో భాగంగా ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలను నింపే క్రమంలో ఎదురవుతున్న సందేహాలను,ఓటర్లు పడుతున్న ఆందోళనను నివృత్తి చేసేందుకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్,ఈఆర్ఓ శ్రీ వికాస్ మహతో సోమవారం ఆయన కార్యాలయంలో ఒక వీడియోను విడుదల చేశారు.ఎన్యుమరేషన్ ఫారం ఎలా పూర్తి చేయాలి ఏ కాలమ్ లో ఏ వివరాలు ఇవ్వాలి అనే అంశంపై ఆయన తన వీడియోలో స్పష్టతను ఇచ్చారు. ఇన్యుమరేషన్ ఫారం తీసుకున్న ఓటర్లు వెంటనే దాన్ని పూర్తి చేసి రెండు రోజుల్లో బిఎల్వో లకు అందించాలని సూచించారు.బి ఎల్ వో లకు అందించిన తర్వాత కూడా ఆన్లైన్లో పొందుపరిచేందుకు వారం రోజుల సమయం పడుతుందన్నారు.2002 సంవత్సరంలో ఓటర్ లిస్టులో వివరాలు ఉంటే తప్పకుండా పొందుపరచాలని, వివరాలు లేని పక్షంలో బ్లాంక్ పెట్టి ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, మొబైల్ నెంబర్ వ్రాసి కింద సంతకం చేసి బిఎల్ఓ కు అందించాలని ఆయన సూచించారు. ప్రతి వ్యక్తికి ఓటు హక్కు చాలా ముఖ్యమని అనుమానాలు సందేహాలతో కాలం వృధా చేయకుండా ఫారం పూర్తి చేసి బిఎల్ఓ కు అందించి మీ ఓటు హక్కును కోల్పోవద్దని ఆయన సూచించారు.



# ఎస్ఐఆర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

## ఏఐసిసి కార్యదర్శి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి



**తలకొండపల్లి జూలై 13 (ప్రజాజ్యోతి)**దఎస్ఐఆర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని ప్రజలందరూ అధికారులకు సహకరించి ఎస్ఐఆర్‌ను విజయవంతం చేయాలని ఏఐసిసి కార్యదర్శి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 50వ పోలింగ్ కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి సోమవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఓటర్ల జాబితా వివరాలు ఫారం-6,ఫారం-7,ఫారం-8 దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సహకరించాలని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని,అందుకే అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీరన్నపల్లి గ్రామ సర్పంచ్ రామకృష్ణ యాదవ్,కల్వకుర్తి ప్రత్యేక సమగ్ర సవరణ బాధ్యులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్,మార్కెట్ డైరెక్టర్లు అజీమ్, మిట్టపల్లి అంజయ్య గుప్త,కడ్తాల్ మాజీ మండల అధ్యక్షులు బిచ్య నాయక్,వీరన్నపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మినాల వెంకటయ్య,వార్డు సభ్యులు ఇదమయ్య,గణేష్,బూత్ స్థాయి ఏజెంట్ రామ్ లక్ష్మణ్,బూత్ స్థాయి అధికారి కృష్ణవేణి,గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# భయపడకండి అండగా మేముంటాం : పట్నం మహేందర్ రెడ్డి

నిందితునికి అండగా నిలిచిన పోలీసులపై చర్యలు : కలెక్టర్ నారాయణరెడ్డి
మేఘనకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే యాదయ్య
మేఘనకు రూ. 10 లక్షల చెక్కును అందించిన మహేందర్ రెడ్డి, యాదయ్య, కలెక్టర్ నారాయణ రెడ్డి



షాబాద్ జులై 13( ప్రజాజ్యోతి ) షాబాద్ లో రాజ్ కుమార్ హత్యాకాండ బాధితుల ఇంటిని మరోసారి సందర్శించి బాధితులతో మాట్లాడిన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. బాధిత కుటుంబ దివ్యాంగురాలు మేఘనకు ప్రభుత్వం తరఫున రూపాయలు 10 లక్షల చెక్కును అందించిన చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎంఎల్ఏ యాదయ్య, కలెక్టర్ నారాయణరెడ్డి. మేఘన పరిస్థితి తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని రూపాయలు ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచారని వారు వివరించారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు తో పాటు మేఘనకు మానసిక వికాసం కోసం మూడు ప్రభుత్వ పునరావాస కేంద్రాలను పరిశీలించామని ఇందులో సికింద్రాబాద్ పునరావాస కేంద్రం బాగుందని అందులో చేర్పిస్తామని వివరించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, మేనమామ నరేష్ తదితరులు నిందితునికి పోలీసులు పూర్తిగా సహకరించారని ఇది ఎక్కడ విచిత్రమైన పరిస్థితి అని వారు ప్రశ్నించారు. పోలీస్ పెట్రోలింగ్ లేనందు వల్లే అఘాయిత్యం జరిగిందని ఫిర్యాదు చేశారు.

తాము కుటుంబాన్ని కోల్పోయామని మేఘన అనాధగా మిగిలిపోయిందని వారు వాపోయారు. కేసులో నిందితునికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే యాదయ్యలు పెట్రోలింగ్ వ్యవస్థను పెంచుతున్నట్లు ప్రకటించారు. నిందితునికి సహకరించినట్లు విచారణలో తేలితే చట్ట ప్రకారం చర్యలు కఠినంగా ఉంటాయని వారు బాధితులకు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం మేఘనకు జీవిత కాలం వరకు ప్రభుత్వం అవసరమైన సదుపాయాలను కల్పిస్తుందని వెల్లడించారు. మేఘన తండ్రి ప్రభుత్వ ఉద్యోగి అయినందున ఆయనకు రావలసిన పెన్షన్ మేఘనకు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని వెల్లడించారు. అలాగే ఇతర విషయాలకు సంబంధం లేకుండా దివ్యాంగురాలు అయిన మేఘనకు వికలాంగుల పెన్షన్ సైతం యధావిధిగా వస్తుందని వెల్లడించారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ ఘటన దురదృష్టకరమని, బాధాకరమని పేర్కొంటూ మేఘన కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా నిలుస్తామని వివరించారు. పోలీసుల వైఫల్యం లేకుండా ఇకపై పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేసేలా ఆదేశిస్తున్నట్లు చెప్పారు.

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా బాధిత కుటుంబానికి అందాల్సినవి అన్నీ అందిస్తామని వెల్లడించారు. మేఘనకు పునరావాస కేంద్రంలో వైద్యం మానసిక వికాసం తదితరాలకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ప్రస్తుతం రూ. 10 లక్షల పరిహారం అందించామని అవసరమైతే మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. పాల్గొన్నారు తరుణ్ జోషి,అడీషనల్ డిసిపి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ సర్పంచ్ అశోక్ ఉపసర్పంచ్ రాహుల్ మాజీ సర్పంచ్ తమ్మలి రవి తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ నగర్‌లో మాస శివరాత్రి వేడుకలు... భక్తిశ్రద్ధలతో శివారాధన, అన్నాభిషేకం



**బాలానగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో ప్రతిష్ఠింపబడిన శ్రీ శ్రీ లక్ష్మీ విజయ గణపతి సహిత ఉమామహేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం చతుర్దశి సోమవారం, మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అత్యంత వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం భక్తులతో కిక్కిరిసిపోగా, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. సాయంకాల ప్రదోష కాలంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పరమేశ్వరునికి విశేష శివారాధన, అన్నాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సుగంధభరితమైన పుష్పాలతో స్వామివారిని అద్భుతంగా అలంకరించగా, ఆ దివ్య అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శివపార్వతుల దివ్య దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు మాస శివరాత్రి, ప్రదోష పూజల విశిష్టతను వివరించారు. భక్తితో శివారాధన చేసిన వారికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యం, సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. శివునికి అన్నాభిషేకం చేయడం అత్యంత పుణ్యప్రదమైన సేవగా భావిస్తారని, ఈ సేవ ద్వారా అన్నదాత సుఖీభవ అనే దైవానుగ్రహం లభిస్తుందని వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. భక్తుల "ఓం నమః శివాయ" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగి, నవజీవన్ నగర్ ప్రాంతంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించాయి. స్థానిక భక్తులు, ఆలయ నిర్వాహకులు, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న స్వచ్ఛంద సేవకులు ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉమామహేశ్వర స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

# రూ.51 లక్షల సీసీ రోడ్ల పనులను పరిశీలించిన తోట లక్ష్మీకాంత్ రెడ్డి



**అల్వాల్, జూలై 13 ప్రజా జ్యోతి** ఓల్డ్ ఆల్వాల్ పరిధిలోని శ్రీ లక్ష్మీనగర్ కాలనీలో రూ.51 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి పరిశీలించారు. కాలనీ అధ్యక్షుడు బి. నాగేశ్వరరావు వినతి మేరకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు చేసిన ప్రతిపాదనల ఫలితంగా ఈ అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.51 లక్షలు మంజూరు చేయగా, ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలనీ ప్రజల తరఫున మైనంపల్లి హనుమంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తోట లక్ష్మీకాంత్ రెడ్డి పనులను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కూడా కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బి. నాగేశ్వరరావుతో పాటు కాలనీ సభ్యులు భాస్కర్ గౌడ్, నారాయణప్ప, రవి, జైపాల్ రెడ్డి, శివరాజ్, నాగన్న, రాము, మనోహర్ రావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ-బ్లాక్ అధ్యక్షుడు కేబుల్ శేఖర్, జిల్లా కార్యదర్శి భబిత, సూర్యకిరణ్, బలవంత్ రెడ్డి, కృష్ణ గౌడ్, లావణ్య, సుకన్య, అశోక్, దేవేందర్, ప్రవీణ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా పూర్తి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు.. రామేశ్వర్ నగర్‌లో రాజ్ జితేందర్ నాథ్ పర్యటన



**అల్వాల్, జూలై 13 ప్రజా జ్యోతి** రామేశ్వర్ నగర్ కాలనీలో చాలా కాలంగా నెలకొన్న పౌర సమస్యల పరిష్కారానికి స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు నర్సింగరావు, కాలనీ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం కాలనీలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు పరిశీలిస్తూ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీవాసులు తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధిదీపాలు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మల్కాజిగిరి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురేందర్ రెడ్డి, నవీన్, నర్సింగరావు, సుధాకర్ రెడ్డి, అశోక్, మల్లేష్ గౌడ్, సాయిలు, శ్రీధర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్రీ లెఫ్ట్ టర్న్ అండర్‌పాస్‌ను పరిశీలించిన

## సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్, సన్‌ప్రీత్ సింగ్



**శేరిలింగంపల్లి,జూలై 13 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కొనసాగుతున్న మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్రీ లెఫ్ట్ టర్న్ అండర్‌పాస్‌ను సందర్శించారు. అధికారులు స్థలాన్ని పరిశీలించి, పనులు పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సాఫీగా నడిచేలా ఉండేందుకు విలువైన సూచనలు అందించారు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, వాటి కారణంగా ట్రాఫిక్‌పై పడుతున్న ప్రభావాన్ని సమీక్షించి, ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.ట్రాఫిక్‌ను సురక్షితంగా, అంతరాయం లేకుండా మళ్లించేందుకు అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే డైవర్షన్ అమలుకు ముందు ట్రయల్ రన్ నిర్వహించి, లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచించారు.

నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలో ప్రజలకు ఇబ్బందులు తగ్గేలా ట్రాఫిక్ నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ పోలీసులు, నిర్మాణ సంస్థలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. ఈ పరిశీలనలో డీసీపీ ట్రాఫిక్-× ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ ట్రాఫిక్-× టి. హనుమత్ రావు, ట్రాఫిక్ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

## అధికారులకు చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆదేశం

## ప్రజావాణిలో 6 వినతులు



**చేవెళ్ల జూలై 13(ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఆరు వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి ఐదు, పింఛన్‌కు సంబంధించినది ఒకటి ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పించిన సమర్థ వేదిక ప్రజావాణి అని అన్నారు. అందిన ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్‌కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**తలకొండపల్లి జూలై 13 (ప్రజాజ్యోతి)** పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ యాదవ్,ఉపసర్పంచ్ కోటిశ్వర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ,వైద్యాధికారి డాక్టర్ స్నేహ,ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మీ,ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థులకు స్వయంగా మాత్రలు వేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా కడుపులోని నులిపురుగులు నివారించబడతాయని,పిల్లల ఆరోగ్యం మెరుగుపడి శారీరక,మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.నులిపురుగుల వల్ల రక్తహీనత,పోషకాహార లోపం ఏర్పడి పిల్లలు బలహీనపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత కూడా తగ్గుతుందని వివరించారు.తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు డీవార్మింగ్ మాత్రలు వేయించాలని కోరారు.అలాగే కేవలం మాత్రలతోనే కాకుండా,భోజనం చేసే ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన పరిసరాలు,స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించడం వంటి మంచి అలవాట్లను పిల్లల్లో పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అల్బెండజోల్ మాత్రలను తీసుకున్నారు.పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**తలకొండపల్లి జూలై 13 (ప్రజాజ్యోతి)** పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ యాదవ్,ఉపసర్పంచ్ కోటిశ్వర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ,వైద్యాధికారి డాక్టర్ స్నేహ,ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మీ,ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థులకు స్వయంగా మాత్రలు వేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా కడుపులోని నులిపురుగులు నివారించబడతాయని,పిల్లల ఆరోగ్యం మెరుగుపడి శారీరక,మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.నులిపురుగుల వల్ల రక్తహీనత,పోషకాహార లోపం ఏర్పడి పిల్లలు బలహీనపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత కూడా తగ్గుతుందని వివరించారు.తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు డీవార్మింగ్ మాత్రలు వేయించాలని కోరారు.అలాగే కేవలం మాత్రలతోనే కాకుండా,భోజనం చేసే ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన పరిసరాలు,స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించడం వంటి మంచి అలవాట్లను పిల్లల్లో పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అల్బెండజోల్ మాత్రలను తీసుకున్నారు.పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# సొంత నిధులతో వార్డుకు వెలుగులు

రూ.4.5 లక్షలతో విద్యుత్ స్తంభాలు,ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు

కౌన్సిలర్ దూత మల్లేష్‌కు ఘన సన్మానం



**చేవెళ్ల జూలై 13 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల (మొండివాగు) 1వ వార్డులో కౌన్సిలర్ దూత మల్లేష్ సొంత నిధులు రూ.4.5 లక్షలు వెచ్చించి 30 విద్యుత్ స్తంభాలు, 80 ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వార్డులో మెరుగైన విద్యుత్ వెలుతురు కల్పించేందుకు చేపట్టిన ఈ పనులతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తానన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కౌన్సిలర్ దూత మల్లేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ ఆరుగురు!

3 రోజుల పాటు జువైనల్ హోమ్ కు తరలింపు

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ట్రాఫిక్ పోలీసుల సూచన!



**మేడ్చల్, జూలై 13 (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ ఆంక్షలు ఉల్లంగిస్తున్న వారిపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మైనర్లు వాహనాలను నడుపుతుండగా ఆరుగురిని గుర్తించామని ట్రాఫిక్ పోలీసులు సోమవారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో పేర్కొన్నారు. తనిఖీల్లో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ ఆరుగురిపై కేసులు నమోదు చేసామని ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు. మైనర్ డ్రైవింగ్ కు పాల్పడ్డ ఆరుగురికి జువైనల్ జస్టిస్ బోర్డు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించడంతోపాటు, కమ్యూనిటీ సర్వీస్ కొరకు 3రోజులు జువైనల్ హోమ్ కు పంపాలని జువైనల్ జస్టిస్ బోర్డు ఆదేశాలు ఇచ్చిందని ట్రాఫిక్ పోలీసులు చెప్పారు. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలు మైనర్లుగా ఉంటే వాహనాలను నడిపేందుకు ఇవ్వకూడదని, వాహన యజమానులు సైతం మైనర్లను వాహనం నడిపేందుకు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ ప్రోత్సహించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూనే కేసులు నమోదు చేస్తామని సూచించారు.

# మాజీ ఎంపీటీసీ వెంకటేష్ ముదిరాజ్‌ను పరామర్శించిన చల్లా వంశీచంద్ రెడ్డి



**తలకొండపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి):** ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న రాంపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ వెంకటేష్ ముదిరాజ్‌ను ఏఐసీసీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి సోమవారం పరామర్శించారు.ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబానికి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా,ఎండి అజీమ్,భగవాన్ రెడ్డి,బిచ్యా నాయక్,రవీందర్ యాదవ్,కాకి కృష్ణ,వెంకటేష్, జగన్,గణేష్, సురేష్, బాలరాజ్,మైనార్టీ అధ్యక్షుడు ఆరిఫ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు,షాబుద్దీన్,ఫరీద్,మహేష్ ,మహేందర్,జూలపల్లి శ్రీను,అనిల్, వెంకటేష్, కాకిశివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ప్రజల సమస్యలకు నేరుగా వినికిడి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐపిఎస్



**శేరిలింగంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సైబరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొని తమ సమస్యలు,ఫిర్యాదులను కమిషనర్ వివిధ విభాగాల ఉన్నతాధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చారు.నేటి ప్రజావాణిలో మొత్తం 66 ఫిర్యాదులు అందాయి.వీటిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 51, ఇంజినీరింగ్‌కు 8,శానిటేషన్‌కు 2,అర్బన్ బయోడైవర్సిటీకి 2,ఎలక్ట్రికల్, రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్),ఎన్నికల విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి.కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సకాలంలో తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత పెంపొందించేందుకు ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ,ట్రాకింగ్ లింక్ కేటాయించారు. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదు స్థితిని స్వయంగా తెలుసుకునే అవకాశం కల్పించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ పౌర సమస్యలను నేరుగా కార్పొరేషన్ దృష్టికి తీసుకురావడానికి అవకాశం కలుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులకు తగిన ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం నేరుగా ప్రజలతో సంభాషణ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.

# నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

12,800 మందికి మాత్రలు పంపిణీ చేసిన వైద్య బృందం



**యాచారం, జూలై 13 (ప్రజాజ్యోతి):** మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో యాచారం జెడ్పీ హైస్కూల్లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగులతో పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసట, ఎదుగుదల మందగించడం, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని చెప్పారు. మాత్రలు వేసుకోవడంతో పిల్లలంతా ఆరోగ్యంతో ఉంటారన్నారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. ఇందుకోసం పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడంతో నులి పురుగులను నివారిస్తాయని చెప్పారు. అన్ని గ్రామాల్లో 13,300 మందికి మాత్రలు పంపిణీ చేయాల్సి ఉండగా 12,800 మందికి 98 శాతం పంపిణీ చేశామన్నారు. ఈనెల 20న మిగిలిపోయిన వారికి మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు కాపాడుకోండి.. ఎస్ఐఆర్ నమోదు పూర్తి చేయండి

- చేవెళ్లలో 50.5 శాతం నమోదు మాత్రమే
- ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ విజ్ఞప్తి



**చేవెళ్ల జూలై 13 (ప్రజా జ్యోతి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు 50.5 శాతం ఫారాలు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదైనట్లు ఏఈఆర్‌వో, మున్సిపల్ కమిషనర్ యాదగిరి తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ప్రతి అర్హ ఓటరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికి మరో ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, ఇప్పటివరకు ఫారాలు సమర్పించని వారు వెంటనే సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి దరఖాస్తులు నింపి సమర్పించాలని సూచించారు. పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, యువత కలిసి ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ నమోదు పూర్తి చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ఫారాలు సమర్పించాలని కోరారు. "మీ ఓటు--మీ హక్కు. ఎవరి ఓటు కూడా పోకుండా అప్రమత్తంగా ఉండండి" అని మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు.

# వసంత నగర్ లో ఎస్ ఐ ఆర్ పై అవగాహన శిబిరం

హెల్ప్ డెస్క్ ను పర్యవేక్షించిన డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస బాబు



**?కూకట్ పల్లి, జూలై 13 (ప్రజా జ్యోతి) :** ?కూకట్ పల్లి నియోజకవర్గం, వసంత్ నగర్ డివిజన్ లోని వసంత నగర్ సొసైటీ కార్యాలయం సమీపంలో సోమవారం ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై సహాయ శిబిరాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వసంత డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారు శ్రీనివాస బాబు పర్యవేక్షించారు. ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, ఓటరు వివరాల నమోదును శ్రీనివాస బాబు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసంత డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారు శ్రీనివాస బాబు మాట్లాడుతూ డివిజన్ లో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలని, అదే సమయంలో స్థానికంగా కొంతకాలంగా లేని వారిని గుర్తించి, వారి ఓట్లను తొలగించాలని, ఎట్టి పరిస్థితుల్లో దొంగ ఓట్లు నమోదు చేయరాదని ఆయన బిఎల్ఓ లకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐడీపీఎల్ ఎక్స్ రోడ్స్‌లో గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి

మృతుడి వివరాలు, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు గాలింపు



**బాలానగర్, జూలై 13 (ప్రజా జ్యోతి) :**రోడ్స్ వద్ద జూలై 12, 2026 తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న బాలానగర్ పోలీసులు, క్షతగాత్రుడిని వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు వెల్లడించారు. అలాగే ప్రమాదానికి కారణమైన వాహనం ఏదనే విషయమూ ఇంకా నిర్ధారణ కాలేదని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలిలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, ప్రమాదానికి కారణమైన వాహనం, దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు ప్రత్యేకంగా విచారణ చేపడుతున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా ప్రమాదానికి సంబంధించిన సమాచారం ఉన్న వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# తలకొండపల్లి మండలంలో పోలీసులు రోడ్డు భద్రతా తనిఖీలు



**తలకొండపల్లి,జూలై 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని ప్రధాన రహదారిపై పోలీసులు సోమవారం రోడ్డు భద్రతా తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు డాక్యుమెంట్ల పరిశీలన చేశారు.స్థానిక పోలీస్ అధికారులు రహదారి వెంబడి ట్రాక్టర్లు,ద్విచక్ర వాహనాలు మరియు వాణిజ్య వాహనాలను ఆపి తనిఖీ చేశారు.హెల్మెట్ ధరించడం,లైసెన్స్,ఆర్సి,ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. మండలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ఇలాంటి తనిఖీలు క్రమం తప్పకుండా ఉంటాయని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం,వేగంగా నడపడం వంటి నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ యువ నేత దరువుల అశోక్



**తలకొండపల్లి,జూలై 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన శానామౌని రాములమ్మ జూలై 4వ తేదీన అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించారు.ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దరువుల అశోక్ వెంటనే స్పందించారు.మృతురాలి కుటుంబాన్ని సోమవారం స్వయంగా కలిసి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కేజీల బియ్యం ఆర్థిక సాయంగా అందజేశారు.కుటుంబ సభ్యులను ఓదార్చి,అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నరేష్ రాజ్,గోపాల్,తిక్కల సత్యం,మాజీ వార్డ్ మెంబర్లు బోదాసు కృష్ణయ్య,ఎడ్ల చెన్నయ్య,నవీన్ గౌడ్,లక్ష్మి నారాయణ,మదవులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి

అర్హులైన ఓటర్లంతా ఫారాలు సమర్పించాలి

బీజేపీ నాయకుడు అడ్వకేట్ తెలుగు శ్రీనివాస్



చేవెళ్ల **జూలై 13 (ప్రజా జ్యోతి):** భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకుడు, అడ్వకేట్ తెలుగు శ్రీనివాస్ కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేగవంతమైన పట్టణీకరణ, వలసలు, కొత్తగా అర్హులైన ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, నకిలీ, పౌరులు కాని ఓటర్లను జాబితా నుంచి తొలగించడం లక్ష్యంగా ఎన్నికల కమిషన్ ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిందని తెలిపారు. ఇంటింటి సర్వే, ఓటరు వివరాల ధ్రువీకరణ, ముందుగా నింపిన ఫారాల పరిశీలన ద్వారా ఓటరు జాబితాలను మరింత కచ్చితంగా రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ఓటర్లందరూ తమ వివరాలను ధ్రువీకరించుకుని, అవసరమైన ఫారాలను నింపి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

# నీటి సంరక్షణ అందరి బాధ్యత

మిషన్ భగీరథ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ మణీషా

నాంచెరులో 'హర్ ఘర్ జల్' అవగాహన కార్యక్రమం



**చేవెళ్ల జూలై 13 (ప్రజా జ్యోతి):** ప్రతి ఇంటికి సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే మిషన్ భగీరథ లక్ష్యమని మిషన్ భగీరథ సహాయ కార్య నిర్వాహక ఇంజనీర్ (ఏఈఈ) మణీషా అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం నాంచెరు గ్రామంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ జల్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించిన తాగునీటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నీటిని వృథా చేయకుండా సంరక్షించాలని కోరారు. తాగునీటి సరఫరా వ్యవస్థను పరిరక్షించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామ సర్పంచ్ పులి మామిడి అశోక్ మాట్లాడుతూ.. పైప్‌లైన్లు, ట్యాపుల్లో లీకేజీలు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తాగునీటి వనరులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావులేదు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ జూలై 13 జెట్ న్యూస్** అల్వాల్ లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పూర్తి బాధ్యతతో విజయవంతంగా నిర్వహించాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీతో పాటు కొత్త ఓటర్ల నమోదు, పేర్ల చేర్పులు, వివరాల సవరణలు, చిరునామా మార్పులు, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 192 టెంపుల్ అల్వాల్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ బీఎల్ఏలతో ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరును ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను బీఎల్ఏల నుంచి తెలుసుకుని వాటిపై చర్చించారు. 2002 ఓటరు జాబితాలో పేరు లేని అర్హుల నమోదు విధానం, ఒకే కుటుంబంలో కొంతమంది సభ్యుల పేర్లు మాత్రమే ఉండి మిగిలిన వారి పేర్లు లేకపోతే తీసుకోవాల్సిన చర్యలు, ఈసీఐనెట్ పోర్టల్‌లో బూత్ నంబర్ నమోదు చేసినప్పుడు వేరే బూత్ వివరాలు కనిపిస్తున్న సాంకేతిక సమస్య, ఓటరు గుర్తింపు కార్డు ఉన్నప్పటికీ కొందరికి ఎన్యుమరేషన్ ఫారమ్‌లు అందకపోవడం, వృద్ధులకు ఫారమ్‌లు అందక ఓటు హక్కు కోల్పోయే పరిస్థితులు వంటి అంశాలపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం--6, మరణించిన వారు లేదా డబుల్ నమోదైన ఓటర్ల పేర్ల తొలగింపుకు ఫారం--7, పేరు, పుట్టిన తేదీ, చిరునామా తదితర వివరాల సవరణలకు ఫారం--8 వినియోగంపై ఎమ్మెల్యే బీఎల్ఏలకు సమగ్ర అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఇంకా రెండు వారాల గడువు మాత్రమే మిగిలి ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఈలోపు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీని పూర్తిచేయడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా అధికారులు, బీఎల్ఏలు సమన్వయంతో



పనిచేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి బాధ్యతతో సర్వేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తోట నరేందర్ రెడ్డి, నెమూరి శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, సురేందర్ రెడ్డి, సందీప్, రెహ్మాత్ ఖాన్, అరుణ్, ప్రశాంత్, వీణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త శంకర్ కుటుంబానికి అండగా ఉంటాం

ఏఐసిసి కార్యదర్శి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి

**తలకొండపల్లి,జూలై 13 (ప్రజాజ్యోతి)** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకని కార్యకర్తలందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏఐసీసీ కార్యదర్శి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మాజీ చైర్మన్ ఏదుల శంకర్ ఇటీవల మిడ్జిల్‌లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో కుప్పకూలి చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు ఇటీవల మృతి చెందారు.మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఐసీసీ కార్యదర్శి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.శంకర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారన్నారు.శంకర్ చెల్లెలికి ఉద్యోగం కావాలని బాధిత కుటుంబ సభ్యులు విన్నవించగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి ఉద్యోగం పట్ల హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,మార్కెట్ డైరెక్టర్,అంజయ్య గుప్తా,ఎండి అజీమ్,భగవాన్ రెడ్డి,బిచ్చ నాయక్,రవీందర్ యాదవ్,కాకి కృష్ణ,వెంకటేష్,జగన్,గణేష్,సురేష్,బాలరాజ్,మైనార్టీ అధ్యక్షుడు ఆరిఫ్,యూత్ కాంగ్రెస్ మాజీ




అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు,షాబుద్దీన్, ఫరీద్,మహేష్,మహేందర్ ,జూలపల్లి శ్రీను,అనిల్,వెంకటేష్,కాకి శివ తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి కరంచంద్ కుటుంబానికి బీఆర్ఎస్ అండ.. సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా రూ.6 లక్షల డిపాజిట్ పత్రాల ఒదజేత

కేటీఆర్ ఇచ్చిన మాట 15 రోజుల్లోనే నిలబెట్టుకున్నారు.. పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించిన బిఆర్ఎస్ పార్టీ

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం: సబితా ఇంద్రారెడ్డి

కేటీఆర్ అంకుల్ ఎప్పుడు వస్తారు' అని అడిగిన పిల్లలు. ఫోన్‌లో మాట్లాడించి ఓదార్చిన సబిత

భర్త ఆశయాలను కొనసాగిస్తా.. బీఆర్ఎస్ మళ్లీ పవర్ రావాలని కోరుకుంటున్నా: శైలజ

కరంచంద్ కుటుంబానికి పలువురు నేతల ఆర్థిక సహాయం సానుభూతి



**మొయినాబాద్ :జూలై 13(ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ కరంచంద్ ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జూన్ 25న మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతితో విషాదంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సోమవారం కరంచంద్ నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు కరంచంద్ సతీమణి శైలజ, కుమార్తె సాంద్రా లియోనా పేరుపై రూ.2 లక్షలు, పెద్ద కుమారుడు మెల్విన్ లూయిస్‌కు రూ.2 లక్షలు, చిన్న కుమారుడు మార్టిన్ లూయిస్‌కు రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.6 లక్షల డిపాజిట్ పత్రాలను సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. పిల్లలు "కేటీఆర్ అంకుల్ రాలేదా?" అని అడిగిన విషయాన్ని గుర్తు చేస్తూ, వారితో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడించి ధైర్యం చెప్పి మీకు పార్టీ అండ ఎప్పటికీ ఉంటుంది సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కేటీఆర్ ఇచ్చిన మాటను 15 రోజుల్లోనే నిలబెట్టుకోవడం ఆయన కార్యకర్తలపై ఉన్న ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. కరంచంద్ సతీమణి శైలజ మాట్లాడుతూ, తన భర్త పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటున్నానని చెప్పారు. అదే తన భర్త ఆత్మకు నిజమైన శాంతి చేకూర్చే నివాళి అవుతుందని భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి



రూ.20 వేల చెక్కు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి రూ.20 వేల చెక్కును కుటుంబానికి అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ శైలజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, నరోత్తం రెడ్డి, కొత్త మాణిక్ రెడ్డి, కొత్త నరసింహారెడ్డి, రవి యాదవ్, శ్రీహరి యాదవ్, కౌన్సిలర్ పాటి పావని, జగన్మోహన్ రెడ్డి, చదువు రామ్‌చందర్ ముదిరాజ్, గునుగుర్తి కిరణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, కుమ్మరి రాము, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, ఈదులకంటి రవి ముదిరాజ్, కుమ్మరి శ్రీనివాస్ , ప్రభు చరణ్ ,తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్పల్లిలో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

- నియోజకవర్గంలో లోవోల్టేజ్ సమస్యలకు చెక్
- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13( ప్రజా జ్యోతి):** గ్రామాల్లో విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ పరిధిలో రూ.3.04 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మర్పల్లి మండల కేంద్రంలో రూ.25 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ, గ్రామాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమున్న ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పట్లూర్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సభాపతి తన రక్తపోటును పరీక్షించించుకున్నారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ డీఈ సంజీవ్, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, పట్లూర్ సర్పంచ్ బనావత్ పరశురాం, మర్పల్లి సర్పంచ్ మాడుగు రామేశ్వర్, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ శాంత, వైద్యాధికారి వీవీఎస్ మానస హర్ష, వివిధ గ్రామాల సర్పంచులు సంజీవరెడ్డి, చుక్కా రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, ఆనంద్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



# టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం ను కలిసిన తాండూరు ఉద్యమకారులు

ఉద్యమకారులకు టీజేఎస్ అండగా ఉంటుంది

టీజేఏసి తాండూర్ నియోజకవర్గ చైర్మన్ సోమశేఖర్

**తాండూరు జులై 13 ప్రజా జ్యోతి :-** తాండూర్ నియోజకవర్గ ఉద్యమకారులు టిజెఎసి తాండూరు నియోజకవర్గ చైర్మన్ సోమశేఖర్ ఆధ్వర్యంలో టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం ను కలిశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఒక్కో కుటుంబానికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలనే డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని టీజేఏసి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామును కోరినట్లు చెప్పారు.ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా, ఉద్యమంలో చేసిన సేవలు,త్యాగాలు, ప్రామాణికంగా తీసుకొని న్యాయం చేసే దిశగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాలైన తాండూర్, వికారాబాద్, పరిగి, చేవెళ్ల ప్రాంతాలు హైదరాబాద్‌కు అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ దీపం కింద చీకటి ల అభివృద్ధి చెందలేకపోతున్నాయని గుర్తు చేశారు.అదేవిదంగా పారిశ్రామిక, విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో అట్టడుగు స్థానంలో నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు భద్రేశ్వర్, పలువురు ఉద్యమ కారులు ఉన్నారు.



# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026

జూలై 24 వరకు ఇంటింటి సర్వే కొనసాగుతుంది

అక్టోబర్ 1న తుది జాబితా విడుదల

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ ప్రతినిధి, జూలై13( ప్రజా జ్యోతి):** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ -2026) ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో శుద్ధి చేసి, డూప్లికేట్ ఓట్లు తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. దాదాపు 23 సంవత్సరాల తరువాత, 2002లో జరిగిన చివరి ఎస్ ఐ ఆర్ డేటాతో ప్రస్తుత ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేస్తూ ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి పర్యవేక్షణలో బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఒలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారములు పంపిణీ చేస్తున్నారు. ఓటర్లకు ముఖ్య సూచనలు: 2002 డేటాతో వివరాలు సరిపోతే ఎలాంటి పత్రాలు అవసరం లేదు. సరిపోకపోతే మాత్రమే ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసి, సంబంధిత ఆధార పత్రాలు కోరుతుంది. ఓటర్లు తమ వివరాలను ఎవశీవశ్రీఞఅస్త్రుఞఝ.అఱఎ.ఱఅ లేదా జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్లలో ఆన్లైన్ ద్వారా సరిచూసుకోవచ్చు.షెడ్యూల్ ఇలా ఉంది: ఇంటింటి సర్వే: జూన్ 25 -- జూలై 24, 2026, ముసాయిదా జాబితా విడుదల: జూలై 31, క్లైములు, అభ్యంతరాలు: జూలై 31 -- ఆగస్టు 30, పరిశీలన, ధృవీకరణ: సెప్టెంబర్ 28 వరకు, తుది జాబితా: అక్టోబర్ 1, 2026 ఫారమ్ సమర్పణ విధానం: బి ఎల్ ఓ లు ఇంటికి వచ్చి ఫారమ్‌లు అందజేస్తారు. పూరించిన ఫారమ్‌ను తిరిగి వారికి ఇవ్వాలి. ఆన్లైన్‌లో కూడా సమర్పణ సదుపాయం ఉంది. కొత్త ఓటర్ల కోసం ఫారమ్-6 అందుబాటులో ఉంటుంది. డాక్యుమెంట్లు ఎప్పుడు అవసరం? 2002 డేటాతో వివరాలు సరిపోకపోతే మాత్రమే జనన సర్టిఫికెట్, పాస్‌పోర్ట్, విద్యా సర్టిఫికెట్, నివాస ధృవీకరణ వంటి పత్రాలు సమర్పించాలి. జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సందేహాల కోసం బి ఎల్ ఓ లేదా ఇఆర్ఒ( ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు) లను సంప్రదించాలని సూచించారు.



# జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ 45 శాతం పూర్తి

పట్టణ ప్రాంతాల్లో వేగం పెంచాలని కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13( ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ




(ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 45 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. సోమవారం ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లాల వారీగా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని కలెక్టర్ వివరించారు. డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేసేందుకు వాలంటీర్లు, ఆశా వర్కర్లు, కళాశాల విద్యార్థుల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతూ, ప్రతి రోజూ కనీసం 10 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ మందగించిందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగం పెంచాలని ఆదేశించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారంలను వెంటనే అందజేసి ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి స్వర్ణలత, ఆర్డీవో వాసు చంద్ర, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్‌నగర్ 290 పేద కుటుంబాలకు 60 గజాల స్థలాలు కేటాయించాలి

**19 ఏళ్లుగా న్యాయమైన హక్కు కోసం పోరాటం.. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం 2007లో మంజూరైన పట్టాలను అమలు చేయాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో విజ్ఞప్తి**



**మొయినాబాద్ : జూలై 13 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన 290 మంది నిరుపేద కుటుంబాలకు 2007లో మంజూరైన 60 గజాల ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కలిసి కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు.

వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో హిమాయత్‌నగర్ గ్రామంలోని సర్వే నెం.151లో 290 మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 60 గజాల ఇంటి స్థలం మంజూరు చేయబడిందని తెలిపారు. అప్పటి గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టాలు కూడా అందజేసినప్పటికీ, ఇప్పటి వరకు అసలు లబ్ధిదారులకు స్థలాలు అప్పగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ హయాంలోనూ సమస్య పరిష్కారం కాలేదని, గత 19 సంవత్సరాలుగా సంబంధిత అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అనేక వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, కాంగ్రెస్ ప్రభుత్వమే మంజూరు చేసిన ఈ ఇంటి స్థలాలను అసలు లబ్ధిదారులకు పూర్తి హక్కులతో వెంటనే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు షాబాద్ కిషన్, పలగొల్ల విజయలక్ష్మి, అశోక్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ధనలక్ష్మి మల్లేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు బుర్రకాయల జంగయ్య, వజీర్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# నార్సిసిజం నవతరాన్ని నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తున్న ఆత్మకేంద్రిత మనస్తత్వం

**ఆత్మవిశ్వాసం వ్యక్తిత్వానికి బలం... అతిశయ స్వీయాభిమానం వ్యక్తిత్వానికి బలహీనత**

**రాంపల్లి, జూలై 13,(ప్రజాజ్యోతి)** ఈరోజు ప్రపంచం అపూర్వమైన వేగంతో మారుతోంది. సాంకేతిక విజ్ఞానం, కృత్రిమ మేధస్సు, సామాజిక మాధ్యమాల విస్తరణతో మన జీవనశైలి, ఆలోచనా విధానం, సంబంధాలు, వ్యక్తిత్వ నిర్మాణం అన్నీ కొత్త దిశలో ప్రయాణిస్తున్నాయి. ఒకప్పుడు మనిషి విలువను అతని వినయం, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, మానవీయ విలువలు, సమాజానికి చేసే సేవలతో అంచనా వేసేవారు. కానీ నేడు చాలామంది యువతలో ఆ విలువలను సామాజిక మాధ్యమాల్లో వచ్చే లిలైక్‌లు, అనుచరులు, వీక్షణలు, ప్రశంసలులి భర్తీ చేస్తున్నాయి. ఈ మార్పు క్రమంగా యువతలో లినార్సిసిజంలి అనే ఆత్మకేంద్రిత మనస్తత్వానికి దారితీస్తున్నదనే విషయం మనందరినీ ఆలోచింపజేస్తోంది.

**నార్సిసిజం అంటే ఏమిటి?**

"నార్సిసిజం" అనే పదానికి మూలం గ్రీకు పురాణాల్లోని లినార్సిసస్‌లి అనే యువకుడి కథ. తన ప్రతిబింబాన్ని చూసి దానిపైనే మోహించి చివరకు తన జీవితాన్నే కోల్పోయిన వ్యక్తిగా అతడిని పురాణాలు వర్ణిస్తాయి. ఈ కథలోని సందేశం నేటి సమాజానికి అత్యంత సందర్భోచితమైనది. తన గురించే ఆలోచిస్తూ, ఇతరుల భావాలను, అవసరాలను, విలువలను విస్మరించే జీవితం చివరకు వ్యక్తిని ఒంటరిని చేస్తుంది.

నార్సిసిజం అంటే తనను తాను గౌరవించుకోవడం కాదు. అది ఆరోగ్యకరమైన ఆత్మగౌరవానికి భిన్నమైన మానసిక ధోరణి. తానే గొప్పవాడినని భావించడం, తన అభిప్రాయమే సరైందని నమ్మడం, ఇతరుల భావాలను గౌరవించకపోవడం, విమర్శలను సహించలేకపోవడం, ప్రతి విషయంలో ప్రత్యేక గుర్తింపు కోరుకోవడం, తన విజయాలను అతిశయోక్తిగా ప్రచారం చేయడం, ఇతరుల విజయాలను తక్కువ చేసి చూడడం వంటి లక్షణాలు దీనిలో కనిపిస్తాయి. ఈ లక్షణాలు వ్యక్తిత్వాన్ని మాత్రమే కాదు, కుటుంబం, స్నేహాలు, ఉద్యోగం, సామాజిక జీవితం అన్నింటినీ ప్రభావితం చేస్తాయి.

**సామాజిక మాధ్యమాల ప్రభావం**

నేటి యువతలో నార్సిసిజం పెరగడానికి ప్రధాన కారణాల్లో సామాజిక మాధ్యమాల ప్రభావం అత్యంత ముఖ్యమైనది. ప్రతి క్షణాన్ని చిత్రీకరించి ప్రపంచానికి చూపించాలనే ఆరాటం పెరుగుతోంది. ఒక చిత్రానికి ఎక్కువ స్పందన వస్తే ఆనందం, తక్కువ స్పందన వస్తే నిరాశ, మరొకరికి ఎక్కువ గుర్తింపు వస్తే అసూయ, పోలికలు, నిరుత్సాహం పెరుగుతున్నాయి. క్రమంగా వాస్తవ జీవితంలోని విజయాల కంటే, డిజిటల్ ప్రపంచంలోని గుర్తింపుకే ఎక్కువ విలువ ఇవ్వడం ప్రారంభమవుతోంది.

ఈ పరిస్థితి మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ, ఒంటరితనం వంటి సమస్యలకు కూడా కారణమవుతోంది. ప్రచారం కోసం జీవించే జీవితం, వ్యక్తిత్వాన్ని క్రమంగా బలహీనపరుస్తుంది.

**సంబంధాలపై తీవ్ర ప్రభావం**

నార్సిసిజం ఉన్న వ్యక్తులు సాధారణంగా తమ తప్పులను అంగీకరించడానికి ఇష్టపడరు. ఇతరుల అభిప్రాయాలను వినరు. జట్టుగా పనిచేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. చిన్న విమర్శకే తీవ్రంగా స్పందిస్తారు. తమ విజయాలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తారు. ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో విఫలమవుతారు. ఫలితంగా కుటుంబ బంధాలు, స్నేహాలు, ఉద్యోగ సంబంధాలు దెబ్బతిని, చివరకు ఒంటరితనం పెరిగే ప్రమాదం ఉంటుంది.

**పెంపకంలో సమతుల్యత అవసరం**

నార్సిసిజం కేవలం యువత సమస్య మాత్రమే కాదు. కొన్నిసార్లు కుటుంబ వాతావరణం కూడా దీనికి కారణమవుతుంది. పిల్లల ప్రతి చిన్న విజయాన్ని అతిగా పొగడడం, తప్పులను ఎప్పుడూ సమర్థించడం, ఇతరుల కంటే తమ పిల్లలే గొప్పవారని భావించడం వంటి ధోరణులు సమతుల్యమైన వ్యక్తిత్వ వికాసానికి అడ్డంకిగా మారవచ్చు.

పిల్లలకు ప్రేమతో పాటు బాధ్యతను, స్వీయ క్రమశిక్షణను, పరస్పర గౌరవాన్ని, ఓటమిని అంగీకరించే మనస్తత్వాన్ని కూడా నేర్పించాలి. గెలుపు ఎంత ముఖ్యమో, ఓటమి నుంచి నేర్చుకోవడం కూడా అంతే ముఖ్యమని వారికి తెలియజేయాలి.

**భారతీయ సంస్కృతి చెప్పిన మార్గం**

మన భారతీయ సంస్కృతి వినయానికే అత్యున్నత స్థానం ఇచ్చింది. "విద్యా దదాతి వినయం" అనే సూక్తి విద్య యొక్క అసలు లక్ష్యాన్ని తెలియజేస్తుంది. నిజమైన విద్య అహంకారాన్ని కాదు, వినయాన్ని పెంపొందిస్తుంది.

స్వామి వివేకానంద యువతకు ధైర్యం, సేవాభావం, ఆత్మవిశ్వాసం నేర్పించారు; అహంకారాన్ని కాదు. భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం దేశ అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ, ఆయనలోని వినయం, సరళత, క్రమశిక్షణ, దేశభక్తి ప్రతి భారతీయ యువకుడికి ఆదర్శంగా నిలిచాయి. గొప్పతనం పదవిలో కాదు; ప్రవర్తనలో ఉంటుందని ఆయన జీవితం నిరూపించింది.

**విద్యాసంస్థల బాధ్యత**

విద్యాసంస్థలు కేవలం మార్కులు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఆలయాలుగా మారాలి. సేవా కార్యక్రమాలు, జట్టు పని, నాయకత్వ శిక్షణ, సామాజిక బాధ్యత, నైతిక విలువలు, మానసిక ఆరోగ్య అవగాహన వంటి అంశాలను విద్యలో భాగం చేయాలి. ఉపాధ్యాయులు విద్యార్థులను పోటీకి మాత్రమే కాకుండా సహకారానికి, నాయకత్వానికి మాత్రమే కాకుండా సేవాభావానికి కూడా సిద్ధం చేయాలి.

**యువత ఏమి చేయాలి?**

నార్సిసిజాన్ని నివారించడం అసాధ్యం కాదు. కొన్ని మంచి అలవాట్లు జీవితాన్ని పూర్తిగా మార్చగలవు.

ప్రతిరోజూ కొంత సమయం కుటుంబ సభ్యులతో గడపాలి. మొబైల్ వినియోగానికి పరిమితులు విధించుకోవాలి. మంచి పుస్తకాలు చదవాలి. క్రీడల్లో పాల్గొనాలి. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి. ఇతరుల విజయాన్ని హృదయపూర్వకంగా అభినందించడం నేర్చుకోవాలి.



విమర్శలను అభివృద్ధికి అవకాశంగా స్వీకరించాలి. ప్రతిరోజూ కృతజ్ఞత భావాన్ని పెంపొందించుకోవాలి. ఇవన్నీ సమతుల్యమైన వ్యక్తిత్వాన్ని నిర్మించే బలమైన పునాదులు.

**దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే**

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన దేశం. ఈ యువశక్తి స్వీయ ప్రచారానికి బదులుగా స్వీయ వికాసాన్ని ఎంచుకుంటే, భారతదేశ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుంది. మన దేశానికి అవసరమైనది ప్రశంసల కోసం జీవించే తరం కాదు; బాధ్యతతో జీవించే తరం. అహంకారంతో ఎదిగే నాయకులు కాదు; వినయంతో సేవ చేసే నాయకులు.

గుర్తింపు కోసం పరుగులు తీయడం కన్నా, గౌరవం సంపాదించే వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడం గొప్పది. ప్రచారం తాత్కాలికం; విలువలు శాశ్వతం. అందుకే ప్రతి యువకుడు తనను తాను ఒక ప్రశ్న అడగాలి"నేను ఎంతమంది నన్ను గుర్తిస్తున్నారు?" అనే ప్రశ్న కంటే, "నా వల్ల ఎంతమందికి మేలు జరుగుతోంది?" అనే ప్రశ్నే జీవితాన్ని గొప్పదిగా మారుస్తుంది.

యువతకు సందేశం

మీ వ్యక్తిత్వాన్ని లైక్‌లు నిర్ణయించవు.

మీ విలువను అనుచరుల సంఖ్య కొలవదు.

మీ విజయాన్ని ప్రచారం శాశ్వతం చేయదు.

మీ జ్ఞానం, వినయం, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావమే మిమ్మల్ని చిరస్థాయిగా నిలబెడతాయి.

ఆత్మగౌరవం అవసరం... అహంకారం అనర్థం.

ఆత్మవిశ్వాసం అవసరం... అతిశయ స్వీయాభిమానం ప్రమాదం.

ప్రశంసల కోసం కాదు... లక్ష్యాల కోసం జీవించండి.

స్వీయ ప్రచారం కోసం కాదు... సమాజ సేవ కోసం నిలబడండి.

ఎందుకంటే గొప్ప వ్యక్తులను ప్రపంచం వారి మాటలతో కాదు... వారి మానవత్వంతో గుర్తుంచుకుంటుంది.

**ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్**

అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర శాఖ.

కోశాధికారి, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర శాఖ.

సీనియర్ విద్యావేత్త.

ఐ.పీ.జి.ఏ. ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత.

# నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం

డాక్టర్ అమూల్య ప్రియదర్శిని



**దౌల్తాబాద్ జులై, 13(ప్రజాజ్యోతి):** నులిపురుగుల నివారణలో భాగంగ సోమవారం దౌల్తాబాద్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను వైద్యాధికారి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగుల నివారణతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారాని ఇట్టి మాత్రల గురించి విద్యార్థులకు అవగాహనా ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రతి పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల అందరికీ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంత ప్రిన్సిపాల్, సూపర్ వైజర్ రఫీ, ఏఎన్ఎమ్ లు అనిత, అనురాధ పాల్గొన్నారు.

# వికారాబాద్ యువజన-క్రీడల అధికారిగా నర్సింలు బాధ్యతలు స్వీకరణ



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా పి. నర్సింలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో యువతలో క్రీడలపై అవగాహన పెంపొందించడం తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి కృషి చేస్తానన్నారు. యువ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# ఎన్యూమరేషన్ ఫారాలను వేగవంతం చేయాలి

ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్ర శేఖర్ చౌడాపూర్ మండల్



**(ప్రజా జ్యోతి) జూలై 13** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ బిఎల్ఓ సుధాకర్ మరియు బిఎల్ఎ బాల్ రాజ్ లతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్క ఓటరు పాల్గొని రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కుని ప్రతి ఒక్కరు పొందాలని,గ్రామాలలో ఉన్న యువత మరియు బి ఎల్ ఏ లు అందరు కూడా ఎస్ ఐ ఆర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్యుమరేషన్ ఫారం ను ను దగ్గరుండి నింపాలని చేయాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని దానికి సంబంధించిన ఫారం ను కూడా నింపి బిఎల్ఓ కు ఇవ్వాలని సూచించాడు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ఎన్యుమరేషన్ ఫారంని బి ఎల్ ఓ కు నింపి ఇవ్వాలని లేకపోతే తమ ఓటు హక్కును కోల్పోతారని తెలియజేశాడు, మన చాకల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ బిఎల్ఎ బాలరాజ్ చురుగ్గా పాల్గొని అన్యుమరేషన్ ఫామ్ లను ఫిలప్ చేయించి బిఎల్ఓ కు అప్పగిస్తున్నారు. అదేవిధంగా మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కూడా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పటేల్ చెన్నయ్య, చిన్న మేగ్య తండా సర్పంచ్ పద్మ,కోటియా,నాయక్ రఘు హనుమంతు,బోల కేశవులు,సుధాకర్,వివో ఏ స్రవంతి,అంగన్వాడి సిబ్బంది అనురాధ,రాములమ్మ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 19 లోపు విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరి

ఆరోగ్యకరమైన జీవితం అందమైన బాల్యం

విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేసిన

గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ గౌడ్

ఎల్మకన్నా ఎంఎల్ హెచ్ పి అనూష



**తాండూరు జులై 13 ప్రజా జ్యోతి :-** 19 ఏండ్ల లోపు పిల్లలందరికీ కూడా ఆరోగ్యకరమైన జీవితం అందమైన బాల్యం కోసం నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరిగా వాడాలని చెన్గేష్ పూర్ గ్రామ సర్పంచు వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఎల్మకన్య ఎంఎల్ హెచ్ పి అనూష విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం రోజు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు పిల్లల్లో పోషకాహార లోపంతో పాటు తినే ఆహారపు అలవాట్ల వలన అనారోగ్య సమస్యలు ఏర్పడడంతో పాటు రక్తహీనత సమస్య వస్తుందని చెప్పారు. సమతుల్య పోషకాహారం తీసుకోవడం తోనే ఆరోగ్యకరమైన జీవితం అందమైన బాల్యం గడుపుతారని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ఆరోగ్య శాఖ సూచనల మేరకు ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ కూడా నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరి వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, అంగన్వాడీ టీచర్లు ఆశ కార్యకర్తలు స్థానిక ప్రజలు ఉన్నారు.

# దిగ్విజయంగా తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమం

## విద్యార్థులకు క్రీడా అవగాహన కార్యక్రమాలు నిర్వహణ

**కొడంగల్ జులై 13 ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామీణ స్థాయి వరకు నాణ్యమైన క్రీడా విజ్ఞానాన్ని అందించి, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (రాజూశీతీం చాబ్ష్ట్రశీతీఓఎ శీట ఎవశ్రీఖఅస్త్రుఖఉ) ఆధ్వర్యంలో నిర్వహించిన "తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్" కార్యక్రమం కొడంగల్ టౌన్ బొమ్మరాస్ పేట మండల కేంద్రాలలో విజయవంతంగా నిర్వహించబడింది. తెలంగాణ క్రీడా శాఖ రూపొందించిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా క్రీడా నిపుణుల జ్ఞానాన్ని రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం, జిల్లాకు చేరవేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మొబైల్ బృందంలో ముగ్గురు కోచ్‌లు, ఒక ఫిజియోథెరపిస్టు, ముగ్గురు సీనియర్ క్రీడాకారులు, ఒక ప్రత్యేక అధికారి పాల్గొని క్రీడలకు సంబంధించిన శాస్త్రీయ అవగాహన, ప్రాయోగిక శిక్షణ, మార్గదర్శకాన్ని అందించారు. ఇందుకు అవసరమైన ప్రత్యేక శిక్షణ కిట్లను కూడా వారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానంగా క్రీడల ప్రాథమిక నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికతలు, గాయాల నివారణ, పునరావాసం, పునరుద్ధరణ, హైడ్రేషన్, క్రీడా పోషకాహారం, ఒత్తిడి నిర్వహణ, క్రీడాకారుల మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇటీవల స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభ కార్యక్రమం లో గచ్చిబౌలి స్టేడియంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్



అధ్యక్షురాలు పి.టి. ఉష చేతుల మీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం. ఆయా జిల్లాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు (గ్రాజులు),పి ఈ టీ , ఫిజికల్ డైరెక్టర్లు (గ్రణలు), సీనియర్ క్రీడాకారులు, స్పోర్ట్స్ అథారిటీ అకాడమీ క్రీడాకారులు, కోచ్‌లు

కోచ్‌లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (గ్రాజులు), ఫిజికల్ డైరెక్టర్లు (గ్రణలు), క్రీడాకారులు, క్రీడాభిమానులకు రిఫ్రెషర్ శిక్షణ అందించారు. ఈ శిక్షణ పొందిన కోచ్‌లు, పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు తమ పరిధిలోని ప్రాథమిక స్థాయి క్రీడాకారులకు అదే విజ్ఞానాన్ని అందించేలా ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన క్రీడా విజ్ఞానాన్ని చేరవేయడం ద్వారా రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడం, కోచింగ్ ప్రమాణాలను మెరుగుపరచడం, శాస్త్రీయ క్రీడా శిక్షణను ప్రోత్సహించడం, ప్రతి జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. క్రీడా విజ్ఞానాన్ని మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లే ఈ కార్యక్రమానికి క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన



లభించింది. కోచింగ్ ప్రమాణాలను పెంపొందించి, శాస్త్రీయ క్రీడా శిక్షణను విస్తృత స్థాయిలో అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు. నాలుగు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను హైదరాబాద్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు నిరంతరం సమన్వయం చేస్తూ, స్వయంగా పలు జిల్లాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడల్లో క్రియాశీలకంగా ఉన్న ప్రాంతాలకు విస్తరించి మరింత మంది క్రీడాకారులకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ పి ఆర్ ఓ కాలేరు సురేష్ ,స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు
పని కిషోర్, ఆనంద్, వినోద్ ఫిజియోథెరపిస్ట్ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# సమతుల్య పోషకాహార లోపంతోనే పిల్లల్లో రక్తహీనత

చెంగోల్ లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

19 ఏండ్ల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణి

గ్రామ సర్పంచు నర్సమ్మ

యంఎల్ హెచ్ పి కల్పన

**తాండూరు జులై 13 ప్రజా జ్యోతి :-** పిల్లలు సమతుల్య పోషకాహారం తీసుకోకపోవ డంతోనే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అల్లాపూర్ పల్లె దవఖాన ఎంఎల్ హెచ్ పి కల్పన, చెంగోల్ గ్రామ సర్పంచు ఎం నర్సమ్మ సూచించారు. సోమవారం రోజు చెంగోల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలతో పాటు, స్థానిక అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అలవాట్లు, ఆనందకర బాల్యం కోసం తల్లిదండ్రు లందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



కేంద్ర రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సూచనల మేరకు 1 నుంచి 19సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం ఉందన్నారు. మీ పిల్లలను నులిపురుగుల బారినుంచి సంరక్షిం చాలన్నారు. పిల్లలకు గోర్లు శుభ్రంగా ఉండటంతో పాటుగా గొర్రెల్లో మట్టి ఇరుక్కుపోయే విధంగా పెంచవద్దని చెప్పారు. అంతే కాకుండా ఎల్లప్పుడు పరిశు భ్రమైన నీటినే త్రాగలన్నారు.బహిరంగ మల విసర్జన చేయరాదన్నారు. ఉచితంగా అందిస్తున్న నులిపురుగు నివారణ మాత్రలను స్థానిక అంగన్వాడీ కేంద్రాలతో పాటు ఆరోగ్య కేంద్రాల వద్ద సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు నర్సప్ప, కిష్టప్ప, ఉపాధ్యాయురాలు సరస్వతి, అంగన్వాడి టీచర్లు కమలమ్మ,ఆశ కార్యకర్త నాగమణి,పలువురు స్థానికులు ఉన్నారు.

# పరిగి నియోజకవర్గంలో 44.76 శాతానికి చేరిన ఈఎఫ్ డిజిటలైజేషన్

## రూప్‌ఖాన్‌పేట్, సుల్తాన్‌పూర్ పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వెంకటేశ్వరి తనిఖీ -- ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన

**పరిగి, జూలై 13 (ప్రజాజ్యోతి):** 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల (ఈఎఫ్) డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం 4 గంటల వరకు మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారాల్లో 1,23,653 ఫారాలు డిజిటలైజ్ చేయబడగా, ఇది 44.76 శాతానికి చేరుకుంది. ఇప్పటివరకు మొత్తం 2,76,195 ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయబడగా, పంపిణీ శాతం 99.98గా




నమోదైంది. మండలాల వారీగా పరిశీలిస్తే పూడూరు మండలం 50.93 శాతం డిజిటలైజేషన్‌తో ముందంజలో ఉండగా, చౌడాపూర్ 47.19 శాతం, పరిగి 46.87 శాతం, దోమ 45.61 శాతం డిజిటలైజేషన్‌ను నమోదు చేశాయి.
ఈ సందర్భంగా పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి రూప్‌ఖాన్‌పేట్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్లు 226, 227, 228తో పాటు సుల్తాన్‌పూర్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నం.235ను సందర్శించి డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. బీఎల్‌ఓలు, సిబ్బందితో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని, ఫారాల ధృవీకరణను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 305 మంది బీఎల్‌ఓలు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా, ఇప్పటివరకు 1,23,112 ఫారాలు బీఎల్‌ఓల ద్వారా ధృవీకరించబడ్డాయి. ఓటర్ల వివరాల ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# పరిగి లో రూ.184 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులకు 16న శంకుస్థాపన

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి



**పరిగి, జూలై 13 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర రోడ్లు--భవనాల శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నెల 16న పరిగి నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డా. టి. రామ్మోహన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. హామ్ (హెచ్ఏయం) పథకం కింద చేపట్టనున్న ఆర్‌డబీ రోడ్ల అభివృద్ధి పనులకు రూ.184 కోట్ల 15 లక్షల వ్యయంతో మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.
పరిగి పట్టణంలోని సుల్తాన్‌పూర్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించనున్నారని, అనంతరం కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెలిప్యాడ్‌తో పాటు శిలాఫలకం ఏర్పాటు చేసిన ప్రదేశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డబీ ఏఈ, డీఈతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిగి మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే టీఆర్ఆర్ సమీక్ష సమావేశం

**పరిగి, జూలై 13 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పరిగి మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మండలంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



అదేవిధంగా పలువురు సర్పంచులు తమ గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిగి మండల రైతులకు ఒకే విడతలో సుమారు రూ.20 కోట్ల రైతు భరోసా నిధులు అందాయని తెలిపారు. అలాగే పరిగి మండలంలో ఉచిత గృహ విద్యుత్ పథకం అమలుకు ప్రభుత్వం ప్రతి నెల సుమారు 41 లక్షల రూపాయలు విద్యుత్ శాఖకు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ, ఎంపీడీవో, ఏడి (ఎలక్ట్రికల్), ఏడి (అగ్రికల్చర్), వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎస్ఐఆర్--2026 నిర్వహించాలి

కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ ప్రతినిధి, జూలై 13( ప్రజా జ్యోతి): జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026), కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని సూచించారు. సోమవారం రాళ్ల చిట్టెంపల్లి గ్రామంలో కొనసాగుతున్న సవరణ ప్రక్రియను డీఆర్‌ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, సర్పంచ్‌లతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈనెల 24వ తేదీ లోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని, బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు, సూపర్వైజర్లు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఇంటింటి సర్వేను తప్పనిసరిగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయాలని ఆదేశించారు. ఫారాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ స్వర్ణలత, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వినయ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అమర జ్యోతి భవనంలో కోదండరామ్ కు వినతిపత్రం

తెలంగాణ ఉద్యమకారుడు కోడంగంటి వెంకటేష్

**చౌడాపుర్ మండల్ (ప్రజా జ్యోతి) జులై 13 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని లింగన్న పల్లి గ్రామానికి చెందిన కొడంగంటి వెంకటేష్ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి కమిటీ సభ్యుడు ప్రొ.కోదండరాంకు వినతిపత్రం హైదరాబాద్‌లోని అమరజ్యోతి భవన్లో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు ప్రొ.కోదండరాం తెలంగాణ ఉద్యమకారుడు కొడగంటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు,హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా కొడగంటి వెంకటేష్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు పోషించిన పాత్ర చారిత్రాత్మకమని,వేలాది మంది విద్యార్థులు తమ విద్య,ఉద్యోగ అవకాశాలను త్యాగం చేసి ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు.రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా అనేక మంది విద్యార్థి ఉద్యమకారులు ఇప్పటికీ తగిన గుర్తింపు,సంక్షేమ పథకాలు,ప్రభుత్వ సహాయానికి దూరంగా ఉన్నారని పేర్కొన్నారు.వినతిపత్రంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను



అధికారికంగా గుర్తించడం, హెల్త్ కార్డులు అందించడం,ఉద్యమ సంబంధిత కేసులను రద్దు చేయడం,అమరుల కుటుంబాలకు న్యాయం చేయడం,ఉద్యోగాల్లో ప్రత్యేక వెయిటేజీ లేదా రిజర్వేషన్ కల్పించడం,స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం అందించడం,తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్యాంశంగా చేర్చడం,అన్ని విశ్వవిద్యాలయాల్లో తెలంగాణ విద్యార్థి అమరుల స్మారక స్థూపాల నిర్మాణం,అలాగే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు వంటి ప్రధాన డిమాండ్లను వివరించారు.ప్రొ. కోదండరాం వినతిపత్రాన్ని స్వీకరించి,అందులో పేర్కొన్న అంశాలను పరిశీలించి,సంబంధిత కమిటీ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ముందు ప్రస్తావించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు,విద్యార్థి ఉద్యమ ప్రతినిధులు పాల్గొన్నారు.